
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఉత్తరాంధ్రలో వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, మహానాడు:** అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్టు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని... వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు.

భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### రూ.105.33 కోట్లతో

# మన్యంలో రోడ్లు!

- డోలీ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యం
- నిధుల కొరత ఉన్నా అడవి బిడ్డలకు అండగా నిలుస్తున్నాం
- గత ప్రభుత్వం ఏజెన్సీలో అభివృద్ధికి ప్రాధాన్యమివ్వలేదు
- ఎయిడెడ్ స్కూళ్లు తాకట్టు పెట్టారు.. భవిష్యత్ మద్యం అమ్మకాల మీద కూడా అప్పులు తెచ్చారు
- పోరాట యాత్ర సమయంలో అడవి బిడ్డల సమస్యలు తెలుసుకున్నాం
- అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కార కార్యాచరణ ప్రారంభించాం
- మా కూటమి ప్రభుత్వం ఓట్ల కోసం కాదు.. ప్రజల కోసం పని చేస్తుంది
- అనంతగిరి మండలం గుమ్మంతి, బల్లగరువు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో మీడియాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





**అల్లూరి, మహానాడు:** అడవి బిడ్డలు ప్రకృతి పరిరక్షకులు.. వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.. ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజనుల సంరక్షణతోపాటు ఆదివాసీ ప్రాంతాల్లో సౌకర్యాల కల్పన, ఉన్నచోటే వారికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అందులో భాగంగా మొదటగా డోలీ రహిత గిరిజన గ్రామాలు లక్ష్యంగా రోడ్ల నిర్మాణం చేపట్టామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. నిధుల కొరత ఉన్నప్పటికి అడవి బిడ్డలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.

గత ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వలేదని వెల్లడించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రధాన మంత్రి మోదీ ఆధ్వర్యంలో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గుమ్మంతి, బల్లగరువు మధ్య రూ. 5.5 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. నిర్మాణం చేపట్టనున్న మార్గం ద్వారా సుమారు 3 కిలోమీటర్లు కొండపైకి వెళ్లి అక్కడ గిరిజనులతో మాట్లాడారు. అక్కడ పరిస్థితులపై పరిశీలన చేశారు.

అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ 'పోరాట యాత్ర సమయంలో మన్యం గ్రామాల్లో తిరిగిన సమయంలో వారి సమస్యలు అర్థం చేసుకున్నాను. అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఎన్ని పంచాయతీలు ఉన్నాయి? ఉన్న సమస్యలు ఏంటి? వాటి పరిష్కార మార్గాలు ఏమిటి అనే అంశంపై దృష్టి సారించాం. గిరిజన గ్రామాల్లో ప్రధానంగా రహదారి సౌకర్యం లేక అత్యవసర పరిస్థితుల్లో డోలీల్లో దిగడం, ఆరోగ్య పరిరక్షణకు సరైన సౌకర్యాలు లేకపోవడం వంటి అంశాలు బాధ కలిగించాయి. పనులు చేపట్టడానికి బడ్జెట్ పరంగా ఇబ్బందులు ఉన్నాయి. కోటీ, రెండు కోట్లు ఖర్చు చేయాలన్నా ఇబ్బందిపడే పరిస్థితి. పైగా ఏజెన్సీ ప్రాంతంలో ఒక్క రోడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చుతో అర్బన్ ప్రాంతంలో 5 వేల మందికి సౌకర్యాలు కల్పించవచ్చు. అలాంటి పరిస్థితుల్లో గిరిపుత్రులు పడుతున్న మిగతా.. 7లో



- పరిశ్రమల స్థాపన, ఉపాధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందడుగు
- పరిశ్రమల రాకతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు
- మహిళలు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని ముందుకెళ్లాలి
- యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంది
- రామకుప్పం మండలంలో నారా భువనేశ్వరి విస్తృత పర్యటన
- మహిళలతో ముఖా ముఖి, కస్తూర్బా విద్యార్థులతో సహపంక్తి భోజనం

## కుప్పం విజన్‌తో అభివృద్ధి పరుగులు

**కుప్పం, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో కుప్పంలో అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయమని నారా భువనేశ్వరి అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఛిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే సామర్థ్యం చంద్రబాబుకి మాత్రమే ఉందని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. మూడో రోజు కుప్పం పర్యటనలో భాగంగా రామకుప్పం మండలంలో భువనేశ్వరి విస్తృతంగా పర్యటించారు. మొద్దులవంక గ్రామం, గాంధీనగర్ లో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. దారిపొడవునా పూలి పరిచి, డప్పు వాయిద్యాలు, జానపద గీతాలతో గ్రామస్థులు, టీడీపీ కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం విజలాపురంలోని కస్తూర్బా పాఠశాలను భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

### కుప్పం అభివృద్ధి మా ధ్యేయం

చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారు. నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటారు. గత ఐదేళ్లు కుప్పంలో అభివృద్ధి అనే మాట లేకుండా చేశారు. మీరు చంద్రబాబు ని గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేసుకున్నారు. రాబోయే ఐదేళ్లలో అభివృద్ధిలో కుప్పం దేశానికే ఆదర్శంగా నిలవబోతోంది.

### కుప్పం ప్రజల బాధ్యత మాది

చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రాన్ని ఆయన చేతుల్లో పెట్టారు. మీరు ఆయనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతారు. ఆయన ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ ఉంటారు. ఆయనకు కుటుంబం అంటే ప్రజలే. కుప్పంను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ నిర్మాణం కోసం రూ. 110 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయి.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం, గ్రామీణులకు మిగతా.. 2లో

## కేసీఆర్ చేసిన అప్పుల వల్లే ఆరు గ్యారంటీలు అమలు చేయలేకపోతున్నాం

- వాళ్లని ఉరి తీసినా తప్పు లేదు
- తెలంగాణ రాష్ట్ర అప్పు ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది కోట్లు)
- అర్జున్ కాలు పోయిందా? కన్ను పోయిందా.. దేనికి మీ పరామర్శలు?
- అధికారికంగా అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మహానాడు:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పుల వల్లే తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చేశారు. ఆయన అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. దీన్ని బట్టి ఇక ఇప్పట్లో ఆరుగ్యారంటీలు తమ ప్రభుత్వం అమలుచేయదని రేవంత్ పరోక్షంగా చెప్పిన ట్టయింది.

అసెంబ్లీలో రేవంత్ ఇంకా ఏమన్నారంటే... తెలంగాణ రాష్ట్ర అప్పు మొత్తం డిసెంబర్ 18-2024 నాటికి 7,227,88 కోట్లు.. (ఏడు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది కోట్లు) బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. 11.5 వడ్డీ రేటుకు అప్పులు తెచ్చారు. వాళ్లని ఉరి తీసినా తప్పు లేదు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల వల్లే ఇప్పుడు మేం ఆరు గ్యారంటీలు అమలు చేయలేక పోతున్నాం..

కొడంగల్ ప్రజలకు నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా తక్కువే. కానీ, కోట్లు ఖర్చు చేసి.. అధికారుల మీద దాడి చేయించారు. అధికారులను చంపినంత పని చేశారు.. కొడంగల్‌లో పరిశ్రమలు పెట్టొద్దా? ఉద్యోగాలు ఇవ్వకూడదా? అబద్దాల సంఘానికి అధ్యక్షుడు ( కేసీఆర్ ) అసెంబ్లీకి రాలేదు. ఉపాధ్యక్షుడు మిగతా.. 2లో



## నేను శానా మంచోడినప్పా!

- నా క్యారెక్టర్ అలాంటిది కాదు
- అంతా రాంగ్ ఇన్ఫర్మేషన్
- మానవత్వం లేని వాడిని కాదు
- మీడియా ప్రశ్నలకు బదులివ్వని అల్లు అర్జున్
- పరామర్శల గురించి మాత్రం స్పందన లేదు
- థియేటర్ లోపల నాతో ఏ పోలీసు మాట్లాడలేదు
- అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలను మాత్రం నేరుగా ఖండించిన అర్జున్
- ఏసీపీ చెప్పినా వెళ్లలేదన్న సీఎం రేవంత్
- అసలు తనతో ఏ పోలీసు మాట్లాడలేదన్న అల్లు
- రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించని పుష్ప

**హైదరాబాద్:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలపై అల్లు అర్జున్ స్పందించారు. అవన్నీ తన క్యారెక్టర్ కించపరిచేలా ఉన్నాయని.. వ్యక్తిత్వ హననం చేసేలా ఉన్నాయని తాను అలాంటి వాడిని కాదని చెప్పుకున్నారు. మొత్తంగా వారి ఆరోపణలకే వివరణ ఇచ్చినప్పటికీ.. ప్రెస్ మీట్ మొత్తం మీద ఎవరి పేర్లను ఆయన ప్రస్తావించలేదు. తనపై జరుగుతున్న ప్రచారం అంతా ఫాల్స్ అని తాను ఎంతో మంచివాడినని చెప్పుకోవడానికి ఆయన పదే పదే ప్రయత్నించారు.

థియేటర్‌లో సినిమా చూసేందుకు వెళ్లడం ఎందుకో వివరణ ఇచ్చారు. పోలీసులే ట్రాఫిక్ క్లియర్ చేశారని అంటే అనుమతి ఉందని చెప్పుకొచ్చారు. తొక్కిసలాట జరిగిందని తెలియదని.. చనిపోయారన్న సంగతి కూడా తనకు తర్వాత రోజే తెలిసిందన్నారు. పోలీసులు వచ్చి తనతో మాట్లాడలేదని కూడా చెప్పుకొచ్చారు. ఘటన జరిగినప్పటి నుండి షాక్‌లో ఉన్నానని అర్జున్ చెప్పారు.. తాను సెలబ్రేషన్స్ కూడా చేసుకోవడం లేదని తెలిపారు. ఈ ఘటన కారణంగా కలత చెందానని పోలీసులు వద్దని చెప్పడం వల్లనే మిగతా.. 2లో

## అల్లు అర్జున్ మనిషేనా?

- సినిమా వాళ్లు హత్యలు చేసినా విచారణ చేయొద్దంటూ చట్టం చేద్దామా?
- స్టార్, ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్‌కు ప్రత్యేక ప్రివిలేజ్ ఉందా?
- ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం?
- హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా?
- సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నారో తెలియడం లేదు
- ప్రాణాలతో చెలగాటమాడటానికి మేం ఒప్పుకోము
- ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి 'నో'
- సంధ్య థియేటర్ ఘటనపై శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:** ఇకపై ఏ సినిమాకు ముందుగా బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను సీఎంగా ఉన్నంతవరకూ ఇదే విధానంపై కట్టుబడి ఉంటానన్నారు. పుష్ప సిని మాకు సంబంధించి సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటపై అసెంబ్లీలో రేవంత్ ప్రకటన చేశారు. 'అసలు అల్లు అర్జున్ మిగతా.. 2లో

### ఒకరు తప్పుడు సమాచారంతో మాట్లాడుతుంటే


## బాధ కలిగింది : అల్లు అరవింద్

- సంధ్య థియేటర్ ఘటనపై అల్లు అర్జున్ ప్రెస్ మీట్
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బదులిచ్చే ప్రయత్నం
- అల్లు అరవింద్ కూడా మీడియాతో మాట్లాడిన వైనం
- తన బిడ్డ చేయని తప్పుకు కుమిలిపోతున్నాడంటూ ఆవేదన



**హైదరాబాద్, మహానాడు:** తన కుమారుడు అల్లు అర్జున్ కు ఎదురైన పరిస్థితి పట్ల ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పుష్ప-2 సినిమా భారతీయ సినీ చరిత్రను తిరగరాస్తూ రికార్డులు సృష్టిస్తుంటే, తన కుమారుడు ఆ ఆనందానికి దూరమై, చేయని తప్పుకు కుమిలిపోతున్నాడంటూ ఆవేదన వెలిబుచ్చారు. ఇవాళ అల్లు అర్జున్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి అరవింద్ కూడా హాజరయ్యారు.

అల్లు అర్జున్ మాట్లాడిన తర్వాత అల్లు అరవింద్ కూడా మీడియాతో మాట్లాడారు. "ఆలిండియా లెవల్లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రం మిగతా.. 2లో



03 జనం ఉమ్మేస్తున్నారు పుష్పా!



04 ఏబీపై అన్ని కేసులూ ఎత్తివేత.. కానీ...

- ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు
- అంబేద్కర్ సేవలకి భారత రత్న ఇవ్వకుండా నెహ్రూ కి మాత్రం ప్రకటించుకున్నారు
- అంబేద్కర్ సేవలు గుర్తించి భారత రత్న ఇచ్చి గౌరవించింది బీజేపీ
- జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు
- పార్లమెంట్‌లో బలం ఉంటే బిల్లు పెట్టాలని రూల్ లేదు
- జమిలి ఎన్నికల వల్ల ప్రజా ధనం ఆదా
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

## అంబేద్కర్‌ని అవమానించి శుద్దులు చెబుతారా?



**విజయవాడ:** నెహ్రూ అంబేద్కర్‌ని అవమానించే కార్టూన్ ఆనాటి పుస్తకాల్లో ప్రచురించిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తీవ్రంగా ఎండగట్టారు. కార్టూన్ ను మీడియా కు చూపిస్తూ కాంగ్రెస్ అంబేద్కర్‌ని అవమానించిన అన్ని సంఘటనలు వివరిస్తూ కాంగ్రెస్ పరాన్నజీవిగా మారిందని వ్యంగ్యోక్తులు విసిరారు.

పార్లమెంట్ సమావేశాలలో భాగంగా జరుగుతున్న పరిణామాలు దేశవ్యాప్తంగా గమనిస్తుంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయి. ప్రతిపక్షాలు పార్లమెంట్ లో సమయాన్ని వృధా చేస్తున్నారు. కాంగ్రెస్ కి ఉన్నట్టుండి రాజ్యాంగం మీద, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకొచ్చింది.

రాజ్యాంగం లో 24వ సవరణ తీసుకోచ్చి ప్రజలకున్న ప్రాథమిక హక్కులు హరించే విధంగా కాంగ్రెస్ పాలన చేసింది. 44వ సవరణ చేసి పార్లమెంట్ ని సుప్రీమ్ కోర్ట్ పరిధిలోనుంచి బయటకి తీసుకొచ్చారు. రాజ్యాంగాన్ని అనేక సార్లుభ్రష్టు పట్టించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని చాలాసార్లు అవమానపరిచారు. రాజ్యాంగం రచించేటప్పుడు అంబేద్కర్‌ని అవమానపరిచేలా మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 22, డిసెంబర్ 2024 ‖

# అంబేద్కర్‌ని అవమానించి శుద్దులు చెబుతారా?

**మొదటి పేజీ తరువాయి..**

కాంగ్రెస్ పార్టీ కార్టూన్స్‌ని విడుదల చేశారు. అంబేద్కర్‌ని నెహ్రూ అనేక విధాలుగా అగౌరవ పరిచారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించారు. అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని గౌరించిన పార్టీ బీజేపీ పార్టీ. అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించటానికి నెహ్రూ అడ్డుపడ్డారు. అంబేద్కర్ సేవలకి భారత రత్న ఇవ్వకుండా నెహ్రూకి మాత్రం ప్రకటించుకున్నారు. అంబేద్కర్ సేవలు గుర్తించి భారత రత్న ఇచ్చి గౌరవించింది బీజేపీ.

అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రదేశాలలో పంచ తీర్ధ కార్యక్రమం తో బీజేపీ శ్రీకారం చుట్టింది. ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు. పలు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయ్యింది. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతుంది. కాంగ్రెస్ తప్పు తెలుసుకుని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిది. జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు. గతంలో చూసుకుంటే దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయి. జగన్ 2027లో జమిలి ఎన్నికలు వస్తాయని అని చెప్పి పార్టీ నాయకులని కాపాడుకుంటున్నారు. పార్టీ లో నుంచి ముఖ్యమైన నాయకులు బయటకి వెళ్లిపోతున్నారని వారిని కాపాడుకునేందుకు జగన్ 2027లో జమిలి వస్తాయని చెబుతున్నారు. వైసీపీ పార్టీ ఖాళీ అవ్వకుండా కాపాడుకునేందుకు అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడు.

జమిలి ఎన్నికలపై కమిటీ వేశారు. కమిటీ అభిప్రాయాల మేరకు ఎప్పుడు జరుగుతాయో తెలియచేస్తారు. పార్లమెంట్ లో బలం ఉంటే బిల్లు పెట్టాలని రూల్ లేదు. జమిలి ఎన్నికల వల్ల ప్రజా ధనం ఆదా అవ్వడంతో పాటు దేశ అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతుంది. రాష్ట్రాల్లో ఏదొక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పాలన పరంగా సంక్షేమ పథకాలు అమలు చేయటం లో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తోంది.

---

### ఒకరు తప్పుడు సమాచారంతో మాట్లాడుతుంటే
## బాధ కలిగింది : అల్లు అరవింద్

**మొదటి పేజీ తరువాయి..**

పుష్ప-2. తన సినిమాను ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు, వారి స్పందన ఎలా ఉంది అని స్వయంగా చూసుకునే అదృష్టం అతనికి లేకపోయింది. దురదృష్టకర ఘటనే అందుకు కారణం.

ఓ తండ్రిగా నా బిడ్డ వేదన చూడలేకపోతున్నాను. ఇంట్లో గార్డెన్ లో ఓ మూల కూర్చుని దాని గురించే ఆలోచిస్తున్నాడు. దాంతో నేను... ఇలా ఉంటావేంటయ్యా.... వెళ్లి ఫ్రెండ్స్ ను కలువు, లేకపోతే ఊరికి వెళ్లు అని చెప్పాను. ఈ వ్యవహారం నుంచి కొంచెం బ్రేక్ తీసుకో... అస్తమానం దీని గురించే ఎందుకు బాధపడుతుంటావు అని అన్నాను. దేశమంతా నీ సినిమా గురించి మాట్లాడుకుంటున్న సమయంలో నువ్విలా కూర్చోవడం దురదృష్టకరం అని అన్నాను.

ఇలా జరగాలని ఉంది... జరిగింది... ఆ విషయాన్ని నేను స్వీకరిస్తున్నాను... తర్వాత వెళతానులే అని బన్నీ బదులిచ్చాడు. ఒక అభిమాని ఫ్యామిలీకి జరిగిన నష్టం పట్ల అతను (అల్లు అర్జున్) బాధపడుతుంటే, అది చూసి ఓ తండ్రిగా నా కడుపు తరుక్కుపోతోంది. అందరూ ఒకటి ఆలోచించాలి... తను 22 ఏళ్లు కష్టపడి ఈ స్థాయికి వచ్చాడు. ఇంతటి పేరు ఒక రోజుతో వచ్చింది కాదు, ఒక సినిమాతో వచ్చింది కాదు, ఒక ప్రెస్ మీట్ తో వచ్చింది కాదు, ఒక సంఘటనతో వచ్చింది కాదు... ఇది తను బిల్డప్ చేసుకున్నాడు. బిల్డప్ కూడా కాదు... ఈ పేరు మూడు తరాల నుంచి వస్తోంది.

మా కుటుంబంలో మూడు తరాలను మీరు చూశారు. ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నామా? ఎప్పుడైనా ఇంత నిర్లక్ష్యంగా, బాధ్యతా రాహిత్యంతో ఉన్నామా? మేం ఎలాంటి మనుషులం అనేది జనాలకు తెలుసు. ప్రజల కళ్ల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. కానీ తప్పుడు సమాచారంతో ఇవాళ ఒకరు మాట్లాడుతుంటే చాలా బాధ కలిగింది. దీనికి వివరణ ఇవ్వాలని అతను (అల్లు అర్జున్) చెప్పగానే... ఏదైనా న్యాయపరమైన ఇబ్బందులు వస్తాయేమో కనుక్కున్నాం. ఇబ్బంది లేని విధంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశాం. ఇక, ఆ కుటుంబానికి ఏ విధమైన సాయం చేయాలన్నది త్వరలోనే అల్లు అర్జున్, మైత్రీ మూవీస్ వారు చర్చించి నిర్ణయం తీసుకుంటారు" అని అల్లు అరవింద్ వివరించారు.

---

## వాస్తవాలు ఏంటనేది అల్లు అర్జున్‌కు కూడా తెలుసు

**- మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్:** పోలీసులు పర్మిషన్ ఇచ్చారా, లేదా? సంధ్య థియేటర్ వద్ద కారులోంచి లేచి అభిమానులకు అభివాదం చేయడం తదితర విషయాల్లో వాస్తవాలు ఏంటనేది అల్లు అర్జున్ కు కూడా తెలుసని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ రోడ్ షోలో పాల్గొన్నారా, లేదా అనేది వీడియోలు చూస్తే తెలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సినీ ప్రముఖులు అల్లు అర్జున్‌ను మాత్రమే కాకుండా, బాధిత కుటుంబాన్ని కూడా పరామర్శించాలనేది ముఖ్యమంత్రి ఉద్దేశమని శ్రీధర్ బాబు వివరించారు.

సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హీరో అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే. అనుమతులు ఉన్నందునే తాను థియేటర్ వద్దకు వెళ్లానని, తొక్కిసలాట గురించి థియేటర్ లోపల పోలీసులు ఎవరూ తనతో మాట్లాడలేదని అల్లు అర్జున్ స్పష్టం చేశారు. అల్లు అర్జున్ ప్రెస్ మీట్‌పై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు.

---

### కేసీఆర్ చేసిన అప్పుల వల్లే ఆరు గ్యారంటీలు
## అమలు చేయలేకపోతున్నాం

**మొదటి పేజీ తరువాయి..**

(కేటీఆర్) వచ్చి, అదే అబద్దాలు చెప్తున్నాడు. అల్లు అర్జున్ కాలు పోయిందా? కన్ను పోయిందా.. దేనికి మీ పరామర్శలు?

---

# కుప్పం విజన్‌తో అభివృద్ధి పరుగులు



**మొదటి పేజీ తరువాయి..**

మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం రూ. 1కోటి 40 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కుప్పం మున్సిపాలిటీలో సుమారు వెయ్యి లైట్లు కొనుగోలు చేసి వీధి దీపాలను అమర్చారు. పేదల ఆకలి తీర్చేందుకు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జూలై నాటికి హంద్రినీవా పూర్తయితే అందరికీ నీటి కష్టాలు తీరుతాయి.



### మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తాం

మహిళలు తమకు అందివచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని చంద్రబాబు ఎప్పుడూ కోరుకుంటారు. డ్వాక్రా స్థాపించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. కుప్పంలో ఎలీవ్ ఏర్పాటు కాబోతోంది. దీని వల్ల మహిళలకు ఉపాధి లభించడంతో పాటు వారే నలుగురికి ఉపాధి కల్పించే పరిస్థితులు వస్తాయి. కుప్పం పరిసరాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ రాబోతున్నాయి. కుప్పంలో పరిశ్రమల రాకతో వలసలు శాశ్వతంగా ఆగిపోతాయి.

### అన్ని వర్గాలకు న్యాయం

చంద్రబాబుని ఎనిమిదిసార్లు గెలిపించి మీ అక్కున చేర్చుకున్నారు. మీకు ఎంతచేసినా తక్కువే. పేదలకు ఇళ్లు నిర్మిస్తాము. డ్రైనేజ్ , తాగునీటి సమస్యలు తీరుస్తాం. బీసీ, మైనారిటీ వర్గాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించబోతున్నాము. ద్రవడ యూనివర్సిటీలో జీతాలు అందక రెండేళ్లుగా సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. రూ. 2.8 కోట్ల పెండింగ్ త్వరలో విడుదల చేస్తాం. కుప్పంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తాం.

### కస్తూర్బా విద్యార్థులతో సహపంక్తి భోజనం

రామకుప్పం మండలం విజలాపురంలోని కస్తూర్బా విద్యాలయాన్ని నారా భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదువుకుని ప్రయోజకులై తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు.

ముఖ్యంగా విద్యార్థినులు కంపెనీలు నడిపే స్థాయికి ఎదగాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యాచారాలు తగ్గాయని గంజాయి రక్కసిపై ఉక్కుపాదం మోపేందుకు చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. స్కూల్‌లో అభివృద్ధి పనులపై వినతిపత్రం తీసుకున్నారు.

---

# జీఎస్టీ శ్లాబులో ఏపీ ఫ్లడ్ సెస్ జోడించాలి

- **55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల**



**రాజస్తాన్:** జైసల్మేర్‌లో జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఏపీకి సంబంధించిన వివిధ అంశాలపై జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రస్తావించారు. కీలక రంగాలకు సంబంధించి జీఎస్టీ విధానంలో తేవాల్సిన మార్పు చేర్పులపై జీఎస్టీ కౌన్సిల్లో కీలక సూచనలు చేశారు. కీలకాంశాలపై ఏపీ సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చొరవను జీఎస్టీ కౌన్సిల్లో ప్రత్యేకంగా వివరించారు. అంతేకాకుండా, ఏపీలో ప్రభుత్వం మారాక జాతీయ స్థాయిలో పాజిటివ్ టాక్ వినిపిస్తోందని తెలిపారు. పయ్యావుల కేశవ్ సహా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సూచనలను పరిశీలించేందుకు మంత్రి వర్గ ఉప సంఘాన్ని జీఎస్టీ కౌన్సిల్ వేసింది. తాను చేసిన సూచనలపై వెంటనే మంత్రి వర్గ ఉప సంఘం వేసినందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు మంత్రి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు. పయ్యావుల కేశవ్ వెంట ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, కమర్షియల్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు ఉన్నారు.

అయిదు శాతానికి మించి జీఎస్టీ శ్లాబులో ఉన్న వస్తువులపై రాష్ట్రంలో జరిగే రవాణపై ఒక్క శాతం ఏపీ ఫ్లడ్ సెస్ విధించాలి. దీని వల్ల పేదలు, మధ్య తరగతి ప్రజలపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఈ సెస్ ద్వారా ఏపీలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహయ, పునరావాస చర్యలు చేపడతాం. 2018లో కేరళ వరదల సమయంలో ఇదే తరహా సెస్ విధించారు. ఇన్నోవేషన్లకు ప్రొత్సహమిచ్చేలా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు నిర్వహించే రీసెర్చ్ సర్వీసెస్‌కు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలి. పేదలకు రేషన్ ద్వారా ఇచ్చే పోర్టిఫైడ్ బియ్యంపై జీఎస్టీ సుంకాన్ని తగ్గించాలి. ఐజీఎస్టీ సెటిల్మెంట్ వ్యవస్థను మరింత పార దర్శకంగా చేపట్టాలి.. రాష్ట్రాలకూ డేటా అందుబాటులో ఉండేలా చూడాలి. చిన్న వ్యాపారస్తులు.. కాంపో జిషన్ జీఎస్టీ చెల్లింపు దారులకు అద్దెల విషయంలో విధించే రివర్స్ ఛార్జ్ మెకానిజం నుంచి మినహాయింపు ఇవ్వాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధా నంలో భాగంగా జీఎస్టీ రిజిస్ట్రేషన్లను మరింత సులభతరం చేసేం దుకు టెక్నాలజీని వినియోగించు కోవాలి.. అలాగే బోగస్ రిజిస్ట్రే షన్లను అరికట్టాలని మంత్రి కేశవ్ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కోరారు.

---

# అల్లు అర్జున్ మనిషేనా?

**మొదటి పేజీ తరువాయి..**

మనిషేనా? ఇలాంటి మనుషులు కూడా ప్రపంచంలో ఉంటారా' అని రేవంత్ ఈ సందర్భంగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

రేవంత్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే.. సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్ కు వెళ్లారు. అతను కేవలం థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ థియేటర్ కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు కోమాలోకి వెళ్ళాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది.

హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా, శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదు. బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు. ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారు. బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారు.

ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయి. తన కొడుకు ఆ హీరో అభిమాని అని, కొడుకు కోసం ఒక్కో టికెట్ రూ. 3వేల చొప్పున రూ. 12వేలు పెట్టి ఆ కుటుంబం సినిమా టికెట్లు కొన్నారు. థియేటర్ లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాడిని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్ళను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. నన్ను నీచంగా తిట్టుకుంటూ పోస్టులు పెట్టారు.

మంత్రిగా పని చేసిన ఒక వ్యక్తి అడ్డగోలుగా పోస్టులు పెట్టారు. సదరు హీరో భగవత్ స్వరూపుడు అన్నట్లుగా హంగామా చేశారు. ముఖ్యమంత్రిని తిట్టడానికి నీచమైన భాషను వాడారు. ప్రజల ప్రాణాలు తీస్తుంటే కూడా వాళ్లను ఏం చేయొద్దా? చావుకు కారణమైన వారిని పోలీస్ స్టేషన్ కు పిలిస్తే... తప్పు పట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఎంతో నీచమైన భాష వాడారు.

సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది. ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం? సినీ,సిరాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా చేస్తారా? స్టార్, ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్‌కు ప్రత్యేక ప్రివిలేజ్ ఉందా? సినిమా వాళ్లు హత్యలు చేసినా విచారణ చేయొద్దంటూ చట్టం చేద్దామా? అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి లోబడే మా ప్రభుత్వం నడుచుకుంటుంది. జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో.. బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా? సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నారో తెలియడం లేదు. వ్యాపారాలు చేసుకోండి. కానీ ప్రాణాలతో చెలాగాటమాడటానికి మేం ఒప్పుకోము. మేం అధికారంలో ఉన్నంత కాలం అలాంటి ఆటలు సాగవు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించేది లేదు. ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు ఉండదు.

---

# నేను శానా మంచోడినప్పా!

మొదటి పేజీ తరువాయి..

బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని చెప్పారు.

ప్రెస్ మీట్ మొత్తం మీద తనపై వచ్చిన ఆరోపణలు, విమర్శల విషయంలో అంతా మిస్ ఇన్ఫర్మేషన్ వల్ల అలా మాట్లాడారు కానీ .. తాను మంచి వాడిని చెప్పుకున్నారు. గతంలో తాను చేసిన పరామర్శలు గురించి.. మానవత్వం గురించి చెప్పుకున్నారు. తాను ఇరవై ఏళ్లుగా అందరికీ తెలుసని..అలాంటి వాడిని .. అంటే మానవత్వం లేని వాడిని కాదని చెప్పుకొచ్చారు.

అయితే జైలు నుంచి వచ్చిన తర్వాత పరామర్శల గురించి మాత్రం ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. లీగల్ సమస్యలు వస్తాయని చెప్పి మీడియా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా వెళ్లిపోయారు. తర్వాత అరవింద్ మాట్లాడారు. రెండు వారాల నుంచి అర్జున్ బాధపడుతున్నాడని ఓ మూల కూర్చుని ఉంటున్నాడని.. అతన్ని చూస్తే తండ్రిగా బాధేస్తోందన్నారు. ట్రస్ట్ పెట్టి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు.

ఇంతకూ అల్లు అర్జున్ మీడియాతో ఏమన్నారంటే.. అదొక యాక్సిడెంట్. నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు: అల్లు అర్జున్

తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులు చేసిన తీవ్ర ఆరోపణల పట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీవ్ర మనస్తాపంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఆ రోజున జరిగింది అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందడం తనను కలచివేసిందని, ఆమె కుటుంబానికి, ముఖ్యంగా ఆమె భర్తకు సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాళ్లబ్బాయి శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు.

"జరిగిన ఘటనలో ఎవరి తప్పు లేదు... అదొక దురదృష్టకరమైన యాక్సిడెంట్. మేం ఒక మంచి సినిమా అందించాలని శ్రమించాం... థియేటర్ వాళ్లు కూడా ఒక మంచి సినిమా వేయాలని తాపత్రయ పడ్డారు... పోలీసులు కూడా శక్తిమేర రక్షణ కల్పించాలని కృషి చేశారు... అయినప్పటికీ కూడా ఆ ఘటన జరిగింది. అందుకు ఎవరూ బాధ్యులు కారు. ఆ ఘటనకు దారి తీసిన పరిస్థితులు ఎవరి నియంత్రణలో లేవు. ఆ కుటుంబానికి జరిగింది తీరని నష్టం. అందుకు వారికి సంతాపం తెలియజేసుకుంటున్నాను. సినీ రంగానికి చెందిన వ్యక్తిగా నా జీవిత లక్ష్యమే. థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులను ఎంటర్టయిన్ చేయడం. థియేటర్ వచ్చిన జనాలను నవ్వుతూ పంపించాలన్నదే నా ఉద్దేశం. ప్రేక్షకుల మనసులను గెలిచి, సంతోషంగా పంపించాలని భావించే వ్యక్తిని. థియేటర్ ను ఒక ఆలయంలా భావించే వ్యక్తిని నేను... అలాంటి థియేటర్ లో ఘటన జరిగిందంటే నాకంటే బాధపడే వ్యక్తి మరొకరు ఉంటారా? చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రతి గంటకు వివరాలు తెలుసుకుంటూనే ఉన్నాను.

ఇవాళ నేను ప్రెస్ మీట్ పెట్టడానికి కారణం... చాలావరకు తప్పుడు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన సమాచారం అందకపోవడం వల్ల కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సందర్భంగా నేను ఏ రాజకీయ నేతను, ఏ ప్రభుత్వ విభాగాన్ని, ఇంకెవరినీ కూడా తప్పుబట్టడంలేదు. థియేటర్లలో టికెట్ రేట్లు పెంచుకునేందుకు అవకాశం ఇచ్చారు... బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చారని ప్రభుత్వ పరంగా కూడా మేం సంతోషంగా ఉన్నాం.

ఇప్పుడు నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు... నేను ఇలా ప్రవర్తించాను, నేను అలా అన్నాను అని చాలా తప్పుడు ఆరోపణలు వచ్చాయి. వాటిపై వివరణ ఇవ్వాలన్నదే నా ప్రయత్నం. నాపై ఇలాంటి దారుణమైన ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరం. 20 ఏళ్లుగా నన్ను చూస్తున్నారు కదా... నేను అలా మాట్లాడగలనా?

నేను నటించిన సినిమా గ్రాండ్ సక్సెస్ అయింది... కానీ ఆ సినిమాకు సంబంధించి సెలబ్రేషన్స్ లోనూ నేను పాల్గొనలేకపోతున్నాను, కనీసం నా ఆఫీసుకు కూడా వెళ్లలేకపోతున్నాను. ఈ సమయంలో ఎలా ఉండాలి, కానీ పరిస్థితి ఎలా మారిపోయింది అని ఇంట్లోనే కూర్చుని విపరీతంగా బాధపడుతున్నాను. మూడేళ్లు కష్టపడి తీసిన సినిమాను నేను ఇంతవరకు థియేటర్లో చూడలేదు.

నేను నటించిన సినిమాలు థియేటర్ లో చూడడం నాకు అత్యంత ప్రధానమైన విషయం. ఈ సినిమా ఎలా తీశాం... రాబోయే సినిమాలు ఎలా తీయాలి అనేది నేను థియేటర్లోనే నేర్చుకుంటాను. తొక్కిసలాట జరిగితే నేను అలా మాట్లాడానంట... కాళ్లు చేతులు విరిగినా ఫర్వాలేదు అన్నానంట... ఇలా మీడియా ముందు నా మీద విపరీత ఆరోపణలు చేస్తుంటే నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నట్టే భావించాలి.

తెలుగుజాతిని ఎంతో ఉన్నతంగా నిలపాలన్న ప్రయత్నంతో చేసిన సినిమా అది. అందుకోసం మూడేళ్లు కష్టపడ్డాం. ఇప్పుడు నేను మాట్లాడేది కూడా ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించడం కాదు. జరిగిన విషయాలన్నీ వరుసగా చెబుతాను. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమాలు థియేటర్ లో చూస్తేనే, అది ఎలా వచ్చిందో అర్థమవుతుంది. అందుకే ఆ రోజున పుష్ప-2 చూసేందుకు వచ్చాను.

గత 20, 30 ఏళ్లుగా నేను అదే థియేటర్ కు వెళుతున్నాను. నా సినిమాలకే కాదు, ఇతర హీరోల సినిమాలకు కూడా వెళుతుంటాను. అటువంటిది... నేను బాధ్యతారాహిత్యంతో ప్రవర్తించానని, అనుమతి లేకుండా వెళ్లాననేది పూర్తిగా అసత్యం. థియేటర్ వాళ్లు అనుమతి తెచ్చుకున్నారన్న కారణంతోనే మేం అక్కడికి వెళ్లాం. మేం వెళ్లేసరికి అక్కడ పోలీసులు జనాన్ని నియంత్రిస్తున్నారు. నేను వాళ్ల డైరెక్షన్ లోనే ముందుకు వెళ్లాను.

ఒకవేళ ఏదైనా ఇబ్బంది ఉంటే... సార్, పర్మిషన్ లేదు అని వాళ్లే (పోలీసులు) చెబుతారు... కానీ అక్కడ పోలీసులే జనాన్ని కంట్రోల్ చేస్తుంటే, పర్మిషన్ ఉందనుకుని ముందుకు వెళ్లాను. అక్కడ ఊరేగింపు జరిగినట్టు కూడా ఆరోపణలు వచ్చాయి. అక్కడ రోడ్ షో కానీ, ఊరేగింపు కానీ జరగలేదు. థియేటర్ నుంచి కొన్ని మీటర్ల దూరంలో కారు ఆగిపోయింది. అక్కడ విపరీతమైన జనం ఉన్నారు.

మనం ఒక్కసారి వారికి కనిపిస్తే కానీ వాళ్లు వెళ్లరు. పోలీసులు కానీ, బౌన్సర్లు కానీ... సార్ మీరు ఒక్కసారి వాళ్లకు చేయి ఊపండి సార్ వెళ్లిపోతారు అని చెబుతుంటారు. దాంతో మేం కారులోంచి బయటికి వచ్చి చేయి ఊపుతుంటాం... నేనే కాదు, ఏ నేత అయినా, ఏ సెలబ్రిటీ అయినా ఇలాగే చేస్తారు. నా కోసం వేలమంది వచ్చినప్పుడు నేను కార్లోనే కూర్చుండిపోతే అహంకారి అనుకుంటారు. అందుకే, కారులోంచి బయటికి వచ్చి వారికి అభివాదం చేశాను. అక్కడ్నించి థియేటర్ లోపలికి వెళ్లాను.

థియేటర్ లోపల నాతో ఏ పోలీసు మాట్లాడలేదు, నాకు ఏ విషయం చెప్పలేదు. మేనేజ్ మెంట్ తరఫున వచ్చి నాకు చెప్పిందేమిటంటే... సర్... బయట అతి భారీగా జనం ఉన్నారు... పోలీసులు వారిని కంట్రోల్ చేయడం కష్టమవుతుంది సర్... మీరు వెళ్లిపోండి అని చెప్పారు. దాంతో నేను థియేటర్ నుంచి వెళ్లిపోయాను. సినిమా ప్రారంభమైన కొద్దిసేపటికే బయటికొచ్చేసి... అక్కడ్నించి వెళ్లిపోయాను. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది, ఆమె బిడ్డను ఆసుపత్రిలో చేర్చారు అనే విషయాలు నాకు తర్వాతి రోజు తెలిశాయి. దాంతో నేను షాక్ అయ్యాను. ఆ రోజున థియేటర్ లో నా పిల్లలు కూడా నా పక్కనే కూర్చుని సినిమా చూస్తున్నారు. తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందింది అని తెలిస్తే పిల్లలను వదిలేసి నేను ఒక్కడ్నే వెళ్లిపోతానా? జనం ఎక్కువగా ఉన్నారన్న సమాచారంతోనే అక్కడ్నించి వెళ్లిపోయాను.

మహిళ మృతి చెందిన విషయం తర్వాతి రోజు తెలియగానే వెంటనే బన్నీ వాసుకు ఫోన్ చేసి, నేను ఆసుపత్రికి వెళ్లి వాళ్లను పరామర్శిస్తాను అని చెప్పాను. మీరు ఇప్పుడే వద్దు... అక్కడ వాళ్లు ఎమోషనల్ గా ఎలా ఉన్నారో చూసుకుని, ఆ తర్వాత మీరు వస్తే బాగుంటుంది... ముందు నేను వెళ్లొస్తాను అని బన్నీ వాసు అన్నాడు.

ఆసుపత్రికి వెళ్లిన బన్నీ వాసుకు ఫోన్ చేస్తే... సార్ మీరు ఇప్పుడు ఇక్కడికి రావొద్దు... రాత్రి మీరు థియేటర్ కు వెళ్లినందుకే జరిగిందని అంటున్నారు... ఇప్పుడు మీరు ఆసుపత్రికి వస్తే మళ్లీ ఏదైనా ప్రాబ్లం అవుతుందేమో... అంత్యక్రియలు పూర్తయ్యాక వాళ్లను నేనే మీ వద్దకు తీసుకువస్తాను అన్నాడు. ఈ సమయంలో బాధితుల వద్దకు వెళ్లడం సరికాదని మా న్యాయబృందం కూడా చెప్పడంతో నేను ఆగిపోయాను.

చిరంజీవి అభిమానులు, పవన్ కల్యాణ్ అభిమానులు చావుబతుకుల్లో ఉన్నారని తెలిస్తే నేను వెళ్లి వారికి సహాయం చేస్తుంటాను. ఓసారి విజయవాడ వెళ్లాను, ఓసారి వైజాగ్ వెళ్లాను... అలాంటిది నా సొంత అభిమానులకు ఇలా జరిగితే కలవకుండా ఎలా ఉండగలను? కానీ న్యాయపరంగా అది కుదరదు కాబట్టి ఆగిపోవాల్సి వచ్చింది. నేను కూడా ఆ ఘటనపై షాక్ లో ఉన్నాను. అటు బాధితుల వద్దకు వెళ్లకుండా, ఇటు ఏమీ మాట్లాడకుండా ఉంటే బాగుండదన్న ఉద్దేశంతో అప్పటికప్పుడు ఒక వీడియో పెట్టాను. డబ్బు ఇస్తానని ప్రకటించడం అనేది... నేను మీకు అండగా ఉన్నాను అని చెప్పడమే నా ఉద్దేశం.


ఓ కుటుంబం ఇంత బాధలో ఉంటే మనం విజయోత్సవాలు ఎలా చేసుకుంటాం అని భావించి అన్ని వేడుకలు రద్దు చేసుకున్నాం. దాంతో మా నాన్ననో, మా మామయ్యనో బాధితుల వద్దకు పంపించాలని నిర్ణయించుకున్నాం. ఇంత బాధాకరమైన ఘటన జరిగినప్పుడు మనం ఏం చేద్దాం అని సుకుమార్ తో కూడా చర్చించాను.

నేను, నువ్వు, మైత్రీ మూవీస్ సంస్థ ఒక పెద్ద మొత్తం ఆ అబ్బాయి పేర ఫిక్స్ డ్ చేద్దామా అని మాట్లాడుకున్నాం. ఆ అబ్బాయికి ఫిజియోథెరపిస్ట్ ను కూడా ఏర్పాటు చేద్దామనుకున్నాం. ఆ అబ్బాయి వయసంత పిల్లవాడు నాక్కూడా ఉన్నాడు. ఓ తండ్రిగా ఆ బాధ ఏంటో నాకు తెలుసు. ఏదేమైనా ఆ రోజు జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం" అని అల్లు అర్జున్ తన మనోభావాలను మీడియా ఎదుట పంచుకున్నారు.

---

## జగన్ ఫ్లెక్సీలో బన్నీ ఫొటో కలకలం

**నందిగామ:** గ్రూపులు గ్రూపులుగా బ్యానర్లు పెట్టి రచ్చ రచ్చ చేస్తున్నారు. ఈ క్రమంలో జగన్ పుట్టినరోజు బ్యానర్లో అల్లు అర్జున్ ఫోటో కలకలం రేపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జగన్




ఫోటోతో పాటు అల్లు అర్జున్ ఫోటోను వైసీపీ క్యాడర్ ఏర్పాటు చేశారు. అక్కడితో ఆగకుండా ఆ బ్యానర్లో ఒక పవర్ ఫుల్ కొటేషన్ కూడా రాసుకొచ్చారు."రాజు బలవంతుడైనప్పుడే శత్రువులు అంతా ఏకం అవుతారు" అంటూ కూటమిని ఉద్దేశించి బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ బ్యానర్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఇప్పుడిప్పుడే అల్లు ఫ్యామిలీ- మెగా ఫ్యామిలీ దగ్గరవుతున్న వేళ ఈ ఫ్లెక్సీ కలకలం రేపింది.

డిజిటల్ న్యూస్ పేపర్ ఆదివారం 22, డిసెంబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 22, డిసెంబర్ 2024



## జనం ఉమ్మేస్తున్నారు పుష్పా!

- ఇంత పొగరేందిమే..
- రేవంత్ సినిమా వాళ్ల బలుపు అణచివేశాడప్పా
- రేవంతే రైటంటున్న జనం
- 25 లక్షలు ఇస్తే అల్లు అర్జున్ తన ప్రాణాలు ఇస్తాడా ?



న్యాయస్థానంలో అల్లుఅర్జున్‌కు బెయిలు రావడం అల్లు అర్జున్ అభిమానులు ఆనందపడి ఉండవచ్చు. కానీ సాధారణ పౌరులు మాత్రం న్యాయం అమ్ముడుపోయింది అన్న భావనలో ఉన్నారు. కోటీశ్వరులకు ఆఘమేఘాలమీద కేసులమీద విచారణలు జరగడం.. బెయిల్ రావడం ఆనవాయితీగా మారింది. జగన్ లాయర్లు రావడంతోనే న్యాయం ఏకపక్షంగా జరగబోతున్నదని కొందరు న్యాయవాదులు అప్పుడే వ్యాఖ్యానించడం విచిత్రం. వాస్తవాలను జడ్జిముందు రాకుండా హంగామా చేసి అల్లు అర్జున్ తప్పు ఏమాత్రం లేదన్నట్లు ..కొందరు రాజకీయ ప్రముఖులు మాట్లాడి మొత్తం సమస్య తప్పు త్రోవ పట్టించడానికి. కోట్లు ఖర్చు చేసి పెయిడ్ యూ ట్యూబ్ చానల్స్ లో అది ప్రభుత్వ తప్పిదం గా ప్రచారం చేస్తూ రేవంత్ రెడ్డి పై దుమ్మెత్తి పోశారు.

ఈరోజు రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా జరిగిన వాస్తవాలు చెప్పడం తో సినీ పెద్దలం అని చెప్పుకొనే వారిపై జనం ఉమ్మేస్తున్నారు. ఇన్ని రోజులు జరిగిన ప్రచారం మొత్తం అబద్ధం. పుష్ప రిలీజ్ గురించి సంధ్య థియేటర్ వాళ్ళు సంప్రదించి లెటర్ ఇచ్చిన మాట వాస్తవం. కానీ క్రౌడ్ ఎక్కువ గా ఉంటుంది హీరో,హీరోయిన్ రావద్దు అని పోలీస్ లెటర్ వాపస్ ఇచ్చారు. కానీ అల్లు అర్జున్ థియేటర్ కు వచ్చాడు.

మామూలుగా థియేటర్ కు వచ్చి ఫిల్మ్ చూస్తే సమస్య లేదు. కానీ సన్ రూఫ్ ఓపెన్ చేసి చేతులు ఊపుకొంటూ రోడ్డు షో చేయడం తో జనం ఒక్కసారిగా జమ అవ్వడం జరిగింది.ఆ జనం లో అల్లు అర్జున్ బాడీ గార్డ్స్ ప్రేక్షకులను త్రోసి వేయడం తో, తొక్కిసలాట జరిగి, ఒక అమ్మాయి చనిపోవడం.. ఆమె కుమారుడు కోమాలోకి వెళ్ళడం జరిగింది. ఈ సంఘటన జరిగి నా అల్లు అర్జున్ సినిమా చూస్తూ కూర్చోవడంతో, ఏసీపీ అల్లుఅర్జున్ ను కలసి జరిగిన సంఘటన చెప్పి ఇంటికి పంపించి ప్రయత్నం చేస్తే.. ఏసీపీ ను కూడా థియేటర్ యాజమాన్యం అల్లు అర్జున్ తో కలవనియ్యలేదు.

పరిస్థితి విషమించడం తో డీసీపీ రావడం జరిగింది. అప్పటికే బాల్కానీలో సినిమా చూస్తున్న అల్లు అర్జున్ కోసం.. క్రింద నుండి అభిమానులు బాల్కనీపైకి ప్రాకడం మొదలు పెట్టారు. డీసీపీ అల్లు అర్జున్ ను బలవంతం గా థియేటర్ నుండి పంపించి వేస్తే , కారులో సన్ రూఫ్ తీసి మళ్ళీ రోడ్ షో చేస్తూ ఇంటికి వెళ్ళడం జరిగింది. చనిపోయిన అమ్మాయి గురించి అసలు పట్టించుకోలేదు. హాస్పిటల్ లో ఉన్న చిన్న బాబు గురించి ఎవ్వరూ పట్టించుకోని కారణం గా రేవంత్ రెడ్డి పోలీస్ చర్యలకు ఆర్డర్ ఇవ్వడంతో కేసు పెట్టి, అల్లు అర్జున్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్ళం తప్పా?

ఇదే సంఘటన మరో దేశం లో జరిగి ఉంటే, అల్లు అర్జున్ కు ఉరిశిక్ష పడేది. అల్లు అర్జున్ పోలీస్ మాట వినకపోవడం..తాను హీరో అన్న అహం తోనే ఈ సంఘటన జరిగింది తప్ప, అనుకోని సంఘటన ఏమాత్రం కాదు. ఓటర్లు రాజకీయ నాయకులకు దేవుళ్ళు అవుతే... ప్రేక్షకులు సినిమా వాళ్ళకు దేవుళ్ల . తమ వలన ఒక ప్రాణం పోతే సినీ ప్రముఖులు ఒక్కరూ 15 రోజులు స్పందించక పోగా.. కొన్ని గంటలు పోలీస్ స్టేషన్ కు వెళ్లిన అల్లు అర్జున్ పరామర్శ కోసం సినీ ప్రముఖులు లైన్ కట్టడం చూసిన ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

రేవంత్ రెడ్డి చేసిన మంచి పనికి ప్రజలు మెచ్చుకొంటుంటే, పనికిమాలిన వాళ్ళు విమర్శలు చేస్తున్నారు. 25 లక్షలు ఇస్తే అల్లు అర్జున్ తన ప్రాణాలు ఇస్తాడా ? ఆ రోజు జరిగిన సంఘటన లో ప్రతి నిమిషం అల్లు అర్జున్ చేసిన పని తప్పుగా ఉంటే, న్యాయమూర్తికి అది న్యాయం గా ఎలా కనిపించింది? ప్రతిపక్ష నాయకులకు సినిమా వాళ్ళతో ఉన్న డ్రగ్ సంబంధాల వలన వాళ్ళను నెత్తిన మోయ వచ్చు... సినిమావాళ్ల వ్యభిచారం నచ్చవచ్చు...కానీ న్యాయం అందరికీ సమానం కదా? ఒకపనికి మాలిన సినిమా బాగుందని థియేటర్ల వద్ద గంజాయి బ్యాచ్‌తో సినిమా తోపు..తుడుమ్ అని పిచ్చి వాగుడు వాగించి.. యూ ట్యూబ్‌లో ప్రచారం చేసుకొని జనాన్ని మోసగించడం తప్పు కాదా?

రేవంత్ రెడ్డి నాగార్జున మీద కానీ, మోహన్ బాబు మీద కానీ, అల్లు అర్జున్ మీద కానీ తీసుకొన్న చర్యలు ప్రజా హితం కోసం. ఏ నాయకుడు, ఏ పార్టీ కానీ ఇంతవరకు ఇలాంటి ధైర్యం చేయలేదు. 10 మంది సినిమా వాళ్ళ కోసం 4 కోట్ల జనం హక్కులు హరించడం న్యాయమా? సెలబ్రిటీల పేరుతో అరాచకాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? రేవంత్ రెడ్డి సినిమా వాళ్ళ పట్ల కక్ష సాధింపు కాదు. త్రోవ తప్పిన సినీ రంగాన్ని గాడిలో పెట్టడం హర్షణీయం. సినీ రంగం వాళ్ళ కు పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాల్సిన పనిలేదు. సెలబ్రిటీ అన్న అహం వదులు కోకుంటే రాబోవు రోజుల్లో జనం చేతుల్లో పరాభవం తప్పదు. సమా జంలో అరాచకాలకు మూలం సినిమా వాళ్ళే అన్న ఆలోచన జనం లో ఎక్కువగా ఉంది. రేవంత్ రెడ్డి తీసుకొంటున్న నిర్ణయాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు.సినిమా వాళ్ళు హీరోలు కాదు. విలన్‌గా మారి అరాచకాలు చేస్తుంటే త్వరలో జీరోలు కాక తప్పదు.

(సేకరణ)

## అనముల రేవంత్ రెడ్డి... హీ ఈజ్ మోర్ దెన్ పొలిటీషియన్!




5 ఏళ్ళు కాదు... గంట పరిపాలించినా ఇలా పాలించాలి. లేదంటే ఎన్నికల్లో పోటీ చేయకూడదు.

పగలు, ప్రతీకారాలు, బుద్ధి చెప్పడాలు వంటి సోది డైలాగులు ఉండొద్దు.

రేవంత్ రెడ్డినిరాజకీయంగా చాలా తక్కువ అంచనా వేసి ఉంటారు.

అరెస్ట్ చేస్తే ఎవడో సినిమా యాక్టర్‌కు సపోర్ట్ చేసిన సినిమా వాళ్ళు ... తల్లి ప్రాణం పోతే...

చిన్నారి చావు బతుకుల్లో ఉంటే ఎవడూ హాస్పిటల్‌కు వెళ్ళలేదు...

రేవంత్ అడిగిన దానికి ఆన్సర్ ఉందా? కన్ను పోయిందా? కాలు పోయిందా? కిడ్నీలు పోయినయా?

ఎందుకు అంత మంది వెళ్ళి పరామర్శించారు? హాస్పిటల్‌కు ఎందుకు వెళ్ళలేదు?

థియేటర్‌కు వెళ్ళినప్పుడు చేతులు ఊపుకుంటూ రోడ్ షో ఎందుకు చేసాడు?

ప్రాణం పోయిందని ఏసీపీ చెప్తే ఎందుకు సినిమా చూసేవాడు బయటకు రాలేదు?

ఈ రోజు వరకూ ఆస్పత్రికి ఎందుకు వెళ్ళలేదు? కుటుంబానికి సాయం ఇంకా ఎందుకు చేయలేదు?

సింపతీ క్రియెట్ అయితే... అరగంట స్పీచ్‌తో మొత్తం కడిగేసి ప్రజలకు వాస్తవాలు చెప్పాడు.

అర్థం కాని వాడికి హిందీలో కూడా చెప్పాడు. నేషనల్ మీడియాకు కూడా అర్థమయ్యే భాషలో చెప్పాడు.

శవాల మీద సంపాదించుకునేది సినీ పరిశ్రమ అనే క్లారిటి వచ్చింది చాలా మందికి.

బెనిఫిట్ షో, టికెట్ రేట్లు పెంచే డ్రామాలు... బ్లాక్ టికెట్ దందా... అన్నీ తొక్కేశాడు...

- బోయపాటి రమేష్

## రేవంత్ అబద్ధాలు చూసి గోబెల్స్ ఉండి ఉంటే ఉరిబెట్టుకొనేటోడు

- బీఆర్ఎస్ ఎల్పీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీమంత్రి హరీశ్ రావు

హైదరాబాద్: రేవంత్ రెడ్డి అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చి అబద్ధాలతోనే పరిపాలన చేస్తున్నడు. మూసీ కంపుకంటే ఈ ముఖ్యమంత్రి చెప్పే కంపే ఎక్కువ. ఏడాదిగా చేసిందేమీ లేదు, అబద్ధాల పాలన సాగిస్తున్నరు. ఇక ఆ దేవుడే ఈ రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడాలె. రైతు భరోసా ఎప్పుడిస్తారో, ఎంతిస్తారో చెప్పలేదు. రుణ మాఫీ విషయంలో క్లారిటీ ఇవ్వలేదు. ముఖ్యమంత్రి కడుపులున్నది అంతా కక్కిండు.

15 ఆగస్టులోగా రుణమాఫీ చేస్తే, నేను రాజీనామా చేస్తా అని బల్లగుద్ది ఛాలెంజ్ చేసిన. ముఖ్యమంత్రివన్నీ చావు తెలివితేటలు. వాస్తవాలు చెబుతరని స్పీకర్ మాకు మైకు కూడా ఇవ్వడం లేదు. కాంగ్రెస్ గోబెల్స్ అబద్ధాలను బట్టలిప్పేసినట్లు చెబుతం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన రిపోర్టులోనే కాళేశ్వరం ద్వారా 20 లక్షల 30 వేల ఎకరాలకు పైగా సాగులోకి వచ్చిందని తెలిపింది.

ఇవాళ సీఎం సభలో ఏం చెబుతడు. కాళేశ్వరంతోని 50 వేల ఎకరాలే సాగు చేస్తున్నరట. ఉత్తర తెలంగాణకు సాగునీరు, తాగునీరు ఇస్తున్నది కాళేశ్వరం. పరిశ్రమలకు నీళ్లిస్తున్నది కూడా కాళేశ్వరం. కాళేశ్వరమే లేకపోతే, మల్లన్నసాగర్ లేదు, నువ్వు హైదరాబాదుకు తెస్తమన్న 20 టీఎంసీల నీళ్లు లేవు. కాసిం రజ్వీ లెక్క, ఒక రాజు లెక్క, నియంత లెక్క చేస్తున్నవు. గోబెల్స్ ఉండి ఉంటే ఉరిబెట్టుకొనేటోడు, రేవంత్ అబద్ధాలు చూసి.

రుణమాఫీ చేసినపుడు మిత్తి మీద పడ్డదని అన్నవు. మీ పాలనల రైతుల మీద పడుత లేదా మిత్తి? ఇవాళ మీరు చేసింది కూడా పాక్షిక రుణమాఫీయే, బ్యాంకులో మిత్తి కడితేనే రుణమాఫీ అయింది. 2 లక్షలకు పైగా రుణాలున్న వారివి ఎప్పుడు మాఫీ చేస్తవు? నేలకు



ముక్కురాసి రైతులకు క్షమాపణలు చెప్పండి. సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మరణించడం బాధాకరమే. కొండారెడ్డిపల్లిలో నీ తమ్ముళ్ల వేధింపుల వల్ల మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకుంటే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు, కేసు నమోదు చేయలేదు.

వాంకిడి హాస్టల్లో ఒక గిరిజన విద్యార్థి శైలజ విషాహారం తిని చావుబతుకుల మధ్య నిమ్స్ లో పోరాడి మరణించింది. నువ్వుగానీ, నీ మంత్రులకు గానీ పరామర్శించే తీరిక లేదా?

మీ ఏడాది పాలనలో 54 మంది విద్యార్థులు మరణించారు. 89మంది ఆటో డ్రైవర్లు, 29 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నరు. 450 పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. 1000 రేప్ కేసులు నమోదైనయి. మీ పాలనలో 390 ప్రొటెస్టులు జరిగినయి. కుక్క కాటులు, పాము కాట్లు, తేలు కాట్లు.

సోనియాను బలిదేవత అన్నది నువ్వే, కాళ్లపట్టుకొన్నది నువ్వే. పతివ్రత పరమాన్నం వండితే.. తెల్లారేదాకా సల్లారలేదట అన్నట్లున్నది రేవంత్ తీరు. రేవంత్ పాలనంతా అవినీతి మయమే కదా? బిల్లులు కావాలంటే 8 పర్సెంట్ ఇవ్వాల్సిందేనట. మేం ఈ సభలో కాంగ్రెస్ అబద్ధాలను ఎండగట్టాం. ఈ రాష్ట్రాన్ని మీకు ఇచ్చిన నాడు 1700 కోట్ల సర్ ప్లస్ తో ఇచ్చాం. బీఆర్ఎస్ అప్పు 4 లక్షల 17 వేల కోట్లు మాత్రమేనని చెప్పినం.

## రష్యాపై ఉక్రెయిన్ 9/11 తరహా దాడి

- 6 భవనాలపై డ్రోన్లతో ఎటాక్


(వాసు)

రష్యాపై ఉక్రెయిన్ వరస బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. రష్యాపై 9/11 తరహా దాడిని ప్రారంభించింది. కజాన్‌లోని 6 భవనాలపై ఉక్రెయిన్ సైన్యం డ్రోన్ దాడి చేసింది. దాడి అనంతరం ఆ ప్రాంతమంతా గందరగోళం నెలకొంది. ప్రజలు భవనాలను ఖాళీ చేశారు. దాడి జరిగిన ప్రాంతలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

అగ్రరాజ్యం అమెరికా సమయంలో ఉక్రెయిన్ నిరంతరం రష్యా పై విరుచుకుపడుతోంది. రష్యాలోని ప్రధాన నగరాలపై బాంబు దాడి చేస్తోంది. విధ్వంసక క్షిపణులను ఉపయోగించడానికి బిడెన్ ప్రభుత్వం నుంచి అనుమతులు రావడమే కాదు. ఉక్రెయిన్‌కు ఆయుధ సహాయం కూడా చేస్తోన్నట్లు తెలుస్తోంది. దీంతో ఉక్రెయిన్ మరింత ఘోరంగా రష్యాపై విరుచుకుపడుతోంది. నివేదికల ప్రకారం.. క్రెయిన్ శనివారం రష్యాపై 9/11 తరహా దాడి చేసింది. ఉక్రెయిన్ ఆర్మీ కజాన్‌లోని 6 భవనాలపై డ్రోన్ దాడి చేసింది. ఈ దాడి తరువాత ఈ మొత్తం ప్రాంతమంతా గందరగోళం నెలకొంది.

దాడి తర్వాత భవనాలను ఖాళీ చేయించారు. పాఠశాలలను మూసివేయాలని ఆదేశించారు. దాడి తర్వాత సహాయక చర్యలు జరుగుతున్నప్పుడు కూడా మళ్ళీ దాడి జరిగింది. సమీపంలోని విమానాశ్రయం మూసివేయబడింది.

ప్రాథమిక సమాచారం ప్రకారం ఉక్రెయిన్ సైన్యం సుమారు 8



డ్రోన్లతో కజాన్‌లోని 6 భవనాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఈ నిరంతర దాడుల కారణంగా ఈ నగరంలోని ప్రజలు భూగర్భ ఆశ్రయాలలో నివసించవలసి వస్తుంది. ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కజాన్ నగర మేయర్ కోరారు.

ప్రాథమిక సమాచారం ప్రకారం డ్రోన్‌లు కమలేవ్ అవెన్యూ, క్లారా జెట్‌కిన్ స్ట్రీట్, యుకోజిన్స్‌కయా, ఖాదీ తక్తాష్, క్రాస్నాయా పొజిట్సియాలోని భవనాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఓరెన్‌బర్గ్‌స్కీ ట్రాక్ట్ స్ట్రీట్‌లోని ఓ భవనాన్ని మరో రెండు డ్రోన్‌లు టార్గెట్ చేశాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు అయినట్లు సమాచారం లేదు. దాడి ప్రాంతంలో ఉన్న ప్రజలందరినీ ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. చేయబడ్డాయి

దాడి తరువాత రష్యాలోని టాటర్స్తాన్ ప్రాంతం ప్రభుత్వం రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని సామూహిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భద్రతా కారణాల దృష్ట్యా ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయంతో ఉక్రెయిన్ చేస్తోన్న దాడులను రష్యా తేలిగ్గా తీసుకోవడం లేదని, భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు జరుగుతాయనే భయం కనిపిస్తోందని అంటున్నారు. అయితే ప్రతి దాడికి తగిన సమాధానం చెబుతామని రష్యా ప్రకటించింది. దీంతో ఇప్పుడు ఉక్రెయిన్ చేసిన ఈ దాడికి రష్యా ఏం సమాధానం చెబుతుందో అనే ఆందోళన సర్వత్రా నెలకొంది.



## అల్లు అర్జున్‌ది మానవీయ వైఖరేనా?

- తెలంగాణ అసెంబ్లీలో ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఫైర్

హైదరాబాద్: "నాకున్న సమాచారం మేరకు ఆ హీరో థియేటర్‌కు వచ్చి సినిమా చూస్తుంటే బయట తొక్కిసలాట జరిగిందని పోలీసులు అధికారులు వచ్చి ఆ హీరోకు చెప్పారు. ఒక మహిళ మృతి చెందిందని, ఒక బాలుడు కిందపడిపోయాడని వారు ఆ హీరోకు వివరించారు. దాంతో ఆ హీరో ఆనందంగా ఇక మన సినిమా హిట్టయినట్టే అన్నాడట. ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది, ఆ పిల్లవాడు తీవ్ర గాయాల పాలయ్యాడు. అయినా గానీ ఆ హీరో థియేటర్లో కూర్చుని సినిమా చూస్తూనే ఉన్నాడు. థియేటర్ బయటికి వచ్చి కూడా వాహనం పైనుంచి చేయి ఊపుతూ వెళ్లాడుంటే ఏమనాలి? ఇది మానవీయ వైఖరేనా? నేను కూడా బహిరంగ సభలకు హాజరవుతుంటా. ఆ సభలకు వేలాదిగా ప్రజలు వస్తుంటారు. కానీ ఎక్కడా తొక్కిసలాట జరగకుండా జాగ్రత్త పడతా. నా చుట్టూ ఉన్న సెక్యూరిటీ వాళ్లు ప్రజలను నెట్టివేయకుండా చూసుకుంటాను" అని తెలంగాణ అసెంబ్లీలో ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ అక్బరుద్దీన్ హీరో అల్లు అర్జున్ పై పరోక్షంగా ధ్వజమెత్తారు.

పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగిందని ఆ హీరోకు పక్కనున్న వాళ్లు చెప్పారని, అలాగైతే మన సినిమా హిట్టయినట్టేనని ఆ హీరో అన్నట్టు తనకు తెలిసిందని వెల్లడించారు. సంధ్య థియేటర్‌లో పుష్ప సినిమా తొక్కిసలాట ఘటనను అసెంబ్లీలో ప్రస్తావించిన అక్బర్, దానిపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.






## ఏసు ప్రభువు జన్మించిన నెల.. సోనియా గాంధీ పుట్టిన నెల!

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల
- సంక్షేమ పథకాల్లో మీ కోటా, మీ వాటా మీకు అందించేలా కార్యాచరణ
- మరో మతానికి సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే చర్యలను ప్రభుత్వం సహించదు
- ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: డిసెంబర్ నెల ఒక మిరాకిల్ మంత్. ఏసు ప్రభువు జన్మించిన నెల. సోనియా గాంధీ పుట్టిన నెల. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన నెల. ఇది మాకు ఎంతో ముఖ్యమైన నెల. ప్రపంచంలో అత్యధికంగా జరుపుకునే పండుగ క్రిస్మస్.

నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్లే పొరుగువారిని ప్రేమించాలని ఏసు ప్రభువు సందేశం అందించారు. విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వాలతో పోటీపడి క్రిస్టియన్స్ కూడా పేదలకు విద్య, వైద్య సేవలు అందించారు.

కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం కంటే ఎక్కువ నాణ్యమైన సేవలు అందించి సమాజ నిర్మాణంలో వారు భాగస్వామ్యం అవుతున్నందుకు వారికి అభినందనలు.

ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో క్రిస్టియన్ సోదరుల పాత్ర ఎంతో ఉంది. సర్వమతాలకు రక్షణ ఉండాలనే ఆలోచ మా ప్రభుత్వానిది. ఎవరూ మరో మతానికి సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే చర్యలను ప్రభుత్వం సహించదు. ఎవరి విశ్వాసం వారు పాటించ వచ్చు. కానీ పరమత దూషణలు ప్రభుత్వం సహించదు. 100 శాతం తెలంగాణలో మీకు రక్షణ ఉంటుంది.

పేదలకు అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం దళిత, గిరిజన క్రిస్టియన్ సోదరులకు ఎంతో ఉపయోగపడుతుంది. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ మొదలవుతుంది. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిరుపేద దళితులు, దళిత క్రిస్టియన్స్ కు లబ్ది చేకూరేలా ప్రభుత్వం ఆలోచ చేస్తోంది.

ప్రభుత్వంలో మీకు సముచిత స్థానం కల్పిస్తాం. భవిష్యత్‌లో పార్టీలోనూ సముచిత స్థానం కల్పించాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేస్తున్నా. క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వారి వివరాలు వారికి ఇస్తే సముచిత స్థానం కల్పిస్తారు. సంక్షేమ పథకాల్లో మీ కోటా, మీ వాటా మీకు అందించేలా ప్రభుత్వం కార్యాచరణ తీసుకుంటుంది. ఇది అన్ని మతాలను సమానంగా చూసే ప్రభుత్వం. ఈ ప్రభుత్వం మీది.





## అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వక్ర వ్యాఖ్యలు

- బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ శ్రవణ్ దాసోజు

హైదరాబాద్: డాక్టర్ శ్రవణ్ దాసోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వక్ర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా థియేటర్‌లో పుష్ప 2: ది రూల్ సినిమా ప్రదర్శన సందర్భంగా జరిగిన విషాదకరమైన ఘటనలో రేవతి మరణం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభియోగాలు సబ్జుడిస్‌గా ఉన్న కేసుపై నేరుగా ప్రభావం చూపే ప్రయత్నం అని అభివర్ణించారు.



ముఖ్యమంత్రికి ఉన్న న్యాయబద్ధమైన హోదాతో పోల్చుకుంటే, అల్లు అర్జున్‌ను ఈ ఘటనకు నేరుగా బాధ్యుడిగా ముద్రించడం, పోలీసు మరియు పరిపాలనా విఫలతల్ని కప్పిపుచ్చడం తగదు. "ఇది న్యాయవ్యవస్థను మరీ మరీ భ్రష్టుపట్టించడమే కాకుండా, న్యాయ స్వాతంత్ర్యం పై చేసిన దాడి," అని డాక్టర్ శ్రవణ్ అన్నారు.

"రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 121 మరియు 211 ప్రకారం న్యాయ స్థానంలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై శాసనసభలో చర్చ జరపరాదు. తెలంగాణ శాసనసభ నియమావళిలోని రూల్స్ 65(vii), 66, మరియు 82 ప్రకారం సబ్జుడిస్ అంశాలను చర్చించడం నిషేధితం. అయినా కూడా ముఖ్యమంత్రి ఈ అంశంపై అసెంబ్లీలో ఎలా మాట్లాడగలిగారు? ఇది గడ్డం ప్రసాద్ కూడా అనుమతించడం ఆశ్చర్యకరం" అని డాక్టర్ శ్రవణ్ దాసోజు ముఖ్యమంత్రిని ఉద్దేశించి అన్నారు:

"ముఖ్యమంత్రి ఈ ఘటనను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడానికి ప్రయత్నిస్తారు కానీ రెవతి కుటుంబానికి సరైన న్యాయం చేయడానికి చర్యలు తీసుకోలేదు. ఇప్పటివరకు ఆర్థిక సాయం ప్రకటించకపోవడం, పోలీసు విఫలతలపై చర్యలు తీసుకోకపోవడం దారుణం. రెవతి కుటుంబానికి మద్దతు ప్రకటించడం బదులు, అల్లు అర్జున్‌ను నిందించడం ద్వారా అసలు సమస్యలను దాచిపెట్టడం తగదు." అన్నారు.

"సీఎం తన సోదరులపై ఉన్న అక్రమ కబ్జాల ఆరోపణలపై చర్యలు తీసుకోవడం లేదు. కానీ, పేదల ఇళ్లను కూల్చడం మాత్రం చేయిస్తున్నారు. కొండరెడ్డిపల్లి ఎక్స్-సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్యా కేసులో, ముఖ్యమంత్రి సోదరులపై ఆరోపణలు ఉన్నా, ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. కానీ, పేదల భూములపై మాత్రం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇలాంటి వక్రతత్వం ప్రజలకు ఏమాత్రం న్యాయం కలిగించదు," అని డాక్టర్ శ్రవణ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ హోదాలో అసెంబ్లీ వేదికగా సబ్జుడిస్ అంశాలపై మాట్లాడి న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశారు. న్యాయ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను పున:పరిశీలించాలి. శాసనసభ వేదికను వక్రీకరించడం ఆపాలి అని డాక్టర్ శ్రవణ్ హెచ్చరించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, డిసెంబర్ 2024 ||


# రోడ్ల నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు

- మంత్రి మనోహర్ వెల్లడి

తెనాలి, మహానాడు: తెనాలి నియోజక వర్గంలోని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ. 25 కోట్లు విడుదల చేయించారని తెలిపారు. తెనాలి, కొల్లిపర మండలాల్లో రోడ్ల నిర్మాణం చేయించనున్నట్లు చెప్పారు. బోసురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని మాట్లాడారు. పండుగ తర్వాత ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే, బుర్రిపాలెం రోడ్డులో ఒక ఎకరం 76 సెంట్ల రెవెన్యూ భూమిని తెనాలి మున్సిపాలిటీకి అప్పగించి దాంట్లో మూడు కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు. అక్కడ స్విమ్మింగ్ పూల్, బాస్కెట్ బాల్, వాలీ బాల్ క్రీడల ఫెసిలిటీస్ కల్పించనున్నట్టు మంత్రి తెలిపారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.







## గల్ఫ్‌లో చిక్కుకున్న మరో మహిళకు లోకేష్ అండ

- మంత్రి చొరవతో స్వస్థలానికి చేరుకున్న షేక్ మున్నీ
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

అమరావతి, మహానాడు: బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మరో మహిళకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. ఆయన చొరవతో షేక్ మున్నీ అనే మహిళ స్వస్థలానికి చేరుకున్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన షేక్ మున్నీ ఉపాధి కోసం కువైట్ వెళ్లారు. అయితే అక్కడకు చేరుకున్న తర్వాత ఆమె యజమాని తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. యజమాని పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా షేక్ మున్నీని క్షేమంగా రాష్ట్రానికి తిరిగి తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. తమ సమస్యను ఎక్స్ ద్వారా తెలిపిన వెంటనే స్పందించి మంత్రి లోకేష్ చేసిన సాయం పట్ల బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.




# ఏబీపై అన్ని కేసులూ ఎత్తివేత.. కానీ...

- సర్కారు తాజా ఉత్తర్వులు
- సిసోడియా విచారణ డొల్లతనం తేల్చేసిన సర్కారు
- ఇప్పుడు అదే సిసోడియా సీఎస్ రేసులో
- జగన్ సర్కారు మెప్పు కోసం ఏబీపై ఆయన తప్పుడు నివేదిక ఇచ్చారన్న ఆరోపణలు
- ఏసీబీ కేసు మాత్రం సజీవం
- నత్తలతో పోటీ పడిన న్యాయవిభాగం
- ఏసీబీ కేసు ఉపసంహరణపై దృష్టి సారించని న్యాయవిభాగం
- కూటమి వచ్చినా ఏబీకి దక్కని ఆర్థిక ప్రయోజనాలు
- ఏబీవీకి ఇంకా కోటి 70 లక్షలు విడుదల చేయని సర్కారు
- కూటమి పాలన లోనూ ఏబీకి దక్కని న్యాయం

(మార్తి సుబ్రహ్మణ్యం)

నాటి సీఎం జగన్‌పై తిరుగుబాటుచేసి, పాలకుల ముందు సాగిలబడకుండా నిటారుగా నిలబడి యుద్ధం చేసిన తొలి బాధితుడయిన రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరావుపై.. జగన్ ప్రభుత్వం నమోదు చేసిన అన్ని కేసులనూ ఎత్తివేస్తున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఆరునెలల తర్వాత ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజానికిది జగన్‌పై తెగబడి యుద్ధం చేసిన పోలీసు పోరాట యోద్ధ ఏబీకి లభించిన స్వల్ప ఊరట మాత్రమే తప్ప, పూర్తి న్యాయం కాదన్నది పోలీసు, రాజకీయ వర్గాల వ్యాఖ్య.

కూటమి సర్కారు నత్తలతో పోటీ పడుతోంది. ఫలితంగా నత్తలూ నవ్వుకుంటున్న వైచిత్రి. జగన్ ఐదేళ్ల జమానాలో వెంటాడి వేధించిన, సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు.. ఆ ఐదేళ్లూ పోలీసు యూనిఫారం వేసుకోకుండానే కోర్టుల చుట్టూ తిరిగి న్యాయపోరాటం చేశారు. ఒక అధికారిని ఒకటి కన్నా ఎక్కువసార్లు సస్పెండ్ చేసి, సుప్రీంకోర్టు ఆదేశాలను అడ్డగోలుగా ధిక్కరించిన జగన్ సర్కారు.. ఆయన మళ్లీ పోలీస్ డ్రస్ వేసుకోకుండా లాయర్లకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ఏబీ మాత్రం తన డబ్బు ఖర్చు చేయాల్సిన దుస్థితి.

తన కుమారుడి కంపెనీ నుంచి పరికరాల కొనుగోలు చేశారన్న అభియోగంతో, ఏబీని సస్పెండ్ చేసిన జగన్ సర్కారు.. ఆ కేసులో సర్కారుకు వచ్చిన ఆర్థిక నష్టం గానీ, కొనుగోళ్ల వివరాలను గానీ కోర్టుకు సమర్పించలేకపోయింది. అలా ఒకే కేసుకు సంబంధించి రెండు సార్లు సస్పెండ్ చేసిన జగన్ సర్కారు, చివరకు క్యాట్‌లో సైతం తన ఆరోపణలను రుజువు చేయలేకపోయింది. దానితో ఆయనకు పోస్టింగ్ ఇవ్వాలన్న క్యాట్ ఆదేశాల మేరకు, ప్రభుత్వం ఆయన రిటైర్‌మెంట్ రోజున పోస్టింగ్ ఇస్తే, అదే రోజు సాయంత్రానికి రిటైర్ కావలసిన విషాదం.

అలా ఏ అధికారి తన ఉద్యోగ జీవితంలో ఎదుర్కోనన్ని అవమానాలు ఏబీవీ ఎదుర్కోవలసి వచ్చింది. కారణం ఆయన టీడీపీకి కార్యకర్తగా పని చేశారన్న ఆగ్రహమే. మరి అధికారంలోకి వచ్చిన కూటమి ఆయనకు న్యాయం చేసిందా? అంటే ఉపస్తుమినహా కన్యాదానం అన్న సామెత చెప్పినట్లు.. కీలకమైన ఏసీబీ విచారణ ఉపసంహరణ మినహా.. మిగిలిన అన్ని కేసులూ ఉపసంహరించుకుంది. మరి తన కోసం బలైన ఏబీకి.. ఈ ప్రభుత్వం పూర్తి న్యాయం ఏం చేసిందన్నది టీడీపీ వర్గాల నుంచి వినిపిస్తున్న ప్రశ్న.



నిజానికి ఏబీ వెంకటేశ్వరరావు కూడా నాటి ఐఏఎస్ సతీష్‌చంద్ర మాదిరిగానే సర్దుకుపోయి ఉంటే, జగన్ ఆయనకు డీజీపీ కూడా ఇచ్చినా ఆశ్చర్యపోవలసిన పని ఉండేది కాదు. ఎందుకంటే జగన్‌తో ఏబీకి వ్యక్తిగత వైరం ఏమీలేదు. ఆయన కేవలం టీడీపీ కోసం పని చేశారు కాబట్టి! ఆ మేరకు ఏబీకి సీఎంఓ నుంచి పిలుపు కూడా వచ్చింది. కానీ లొంగుబాటు మరణంతో సమానమని భావించిన ఏబీ, తాడేపల్లి ముఖం చూడలేదు. ఆ రకంగా సీఎంను కలవని ఏకైక ఐపిఎస్ అధికారిగా ఏబీ చరిత్రలో నిలిచిపోయారు.

దీనికి కారణం.. ఏబీ వెంకటేశ్వరరావు నిఘా దళపతిగా ఉన్నప్పుడు, టీడీపీ కార్యకర్తగా పనిచేశారన్న జగన్ ఆగ్రహమే! అంటే టీడీపీ కోసం పనిచేసిన ఏబీ అదే టీడీపీ కోసం బలిపశువయ్యారన్న మాట. అదే జగన్‌తో అందరిలా సర్దుకుపోయి ఉంటే, ఏబీ భవిష్యత్తు మరోలా ఉండేదన్నది నిష్ఠుర నిజం. అలా పాలకులకు సాగిలబడక పోవడమే ఆయన కష్టాలకు కారణం. మరి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. జగన్ బాధితుడైన ఏబీకి సత్వర న్యాయం చేయాలని తెలుగుతమ్ముళ్లు ఆశించడం సహజం కదా?

అయితే ఆయన దరఖాస్తును పరిశీలించేందుకు ఇప్పటి సీఎస్‌కు, అసలు సమయమే దొరకకపోవడమే విషాదం లాంటి విచిత్రం! నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. ఆయనపై జగన్ ప్రభుత్వం మోపిన అభియోగాలు, ఏసీబీ విచారణను ఉపసంహరించుకున్నట్లు ప్రకటిస్తుందని చాలామంది భ్రమించారు. చంద్రబాబు పిలిచి పెద్దపీట వేస్తారని ఆశించారు.

ప్రధానంగా ఏసీబీ విచారణను ఉపసంహరించుకునేలా, అడ్వకేట్ జనరల్ చొరవ తీసుకుంటారని చాలామంది భావించారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల తర్వాత గానీ, ఆ ఫైలులో కదలిక రాకపోవడమే విచిత్రం. దానికంటే ముందు..

ఏబీని రెండోసారి సస్పెండ్ చేసేందుకు కారణమయిన కేసును కూడా, వేగంగా ఉపసంహరించుకుంటుందని పార్టీ నాయకులు అంచనా వేశారు.

వీటికంటే విషాదమేమిటంటే.. కూటమి అధికారంలోకి వచ్చి ఆరునెలలు దాటినప్పటికీ.. ఏబీవీకి న్యాయంగా ప్రభుత్వం నుంచి రావలసిన కోటి 70 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటికీ రాకపోవడం! దానికోసం ఆయన సీఎస్‌కు ఇచ్చిన లేఖ ఆరునెలలు సీఎస్ చెత్తబుట్టలో సుఖనిద్ర పోయిందన్నమాట. అంటే 'మంచి ప్రభుత్వం'లో అధికారులు ఎంత సమర్థవంతంగా పని చేస్తున్నారో.. ఎంత చురుకుగా పనిచేస్తున్నారో అర్థమవుతోంది.

తన వల్ల బలయిన ఒక సీనియర్ అధికారికే న్యాయం చేయలేని ప్రభుత్వం.. ఇక తమకేం న్యాయం చేస్తుందని, సగటు కార్యకర్త ఆత్మవిమర్శ చేసుకునే సంకేతం అది. నిజానికి కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన వెంటనే ఏబీ వెంకటేశ్వరరావుకు ప్రభుత్వ సలహాదారు పదవి వచ్చి.. జగన్ జమానాలో అంటకాగిన పోలీసు అధికారుల సంగతి తేలుస్తుందని చాలామంది భ్రమించారు. కానీ ఆరు నెలలు దాటినా ఏబీ ఫైలు అంగుళానికి నెల చొప్పున కదిలిందంటే, పాలనపై పాలకుల పట్టు ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోందని టీడీపీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.

పైగా పోలీసు అధికారుల బదిలీలలో ఏబీ కీలకపాత్ర పోషిస్తున్నారంటూ అదో ఆరోపణలు. నిజానికి మాజీ డీజీపీ ఠాకూర్, మాజీ ఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ మాత్రమే ఆ వ్యవహారాలు చూడగా, వాటితో ఎలాంటి సంబంధంలేని ఏబీ అనవసర ఆరోపణలు ఎదుర్కొవలసిన పరిస్థితి. వైసీపీ నేతలు సైతం పోలీస్ పోస్టింగ్‌లలో ఏబీ హస్తం ఉందంటూ ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఆరోపించారు.

కాగా తాజాగా ఏబీపై జగన్ ప్రభుత్వం నమోదు చేసిన అన్ని కేసులూ ఉపసంహరించుకున్నట్లు, ఉత్తర్వు వెలువడిన నేపథ్యంలో.. అప్పటి విచారాణాధికారి సిసోడియా వ్యవహారశైలి మరోసారి చర్చలోకి వచ్చింది. ఏబీపై విచారణకు జగన్ సర్కారు సిసోడియాను విచారణాధికారిగా నియమించింది. ఆ సందర్భంగా సిసోడియా.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏబీపై అడ్డగోలుగా నివేదిక ఇచ్చారన్న విమర్శలు లేకపోలేదు.


ఏబీకి వ్యతిరేకంగా నివేదిక ఇస్తే.. కీలకమైన పోస్టింగ్ ఇస్తామని జగన్ సర్కారు చెప్పినందుకే, ఆయన ఏబీకి వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని.. ఆ తర్వాతనే సిసోడియాను గవర్నర్ కార్యదర్శిగా నియమించారని టీడీపీ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. ఆ తర్వాత ఉద్యోగ సంఘనేత సూర్యనారాయణకు గవర్నర్ అపాయింట్‌మెంట్ ఇప్పించిన కారణంగానే, సిసోడియాను తప్పించారే తప్ప.. ఆయనేమీ జగన్ బాధితుడు కాదని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నారు.

ఇప్పుడు అదే సిసోడియా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రేసులో ఉన్నారని, ఆయనకే సీఎస్ దక్కుతుందన్న ప్రచారంపై టీడీపీ సీనియర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఏబీపై అన్ని కేసులు ఉపసంహరించుకున్న ఉత్తర్వు పరిశీలిస్తే.. సిసోడియా నివేదిక డొల్లతనం ఏమిటో స్పష్టమవుతోందని అటు ఐపిఎస్ వర్గాలు కూడా వ్యాఖ్యానిస్తున్నాయి.

అంటే ప్రభుత్వం ఆయన నివేదికను నమ్మలేదని స్పష్టమవుతున్నందున.. అలాంటి నివేదికలిచ్చిన సిసోడియాను సీఎస్‌గా నియమించి, చంద్రబాబు ప్రభుత్వం.. అప్రతిష్ఠ ఎందుకు కొనితెచ్చుకుంటుందన్న వ్యాఖ్యలు అధికార వర్గాల్లో వినిపిస్తున్నాయి.

# రాళ్లకు, గుట్టలకు, రహదారులకు రైతు భరోసా ఇద్దామా?

- క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు
- రూ.22వేల కోట్లు అనర్హులకు రైతు బంధు ఆయాచిత లబ్ధి
- రైతు బంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారు
- వాళ్ళను ఆదర్శంగా తీసుకుంటే వాళ్లలాగే మేం ఇక్కడ ఉండం
- పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27వేల కోట్లు
- మొదటి ఏడాదిలోనే 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంది
- కృతజ్ఞత లేని మనుషులు వాళ్లు
- శాసనసభలో రుణమాఫీ అంశంపై బీఆర్ఎస్‌ను దునుమాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, రైతు భరోసాను మా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించింది. రైతు భరోసాపై నిర్ణయాల్లో ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలను ముందుకు తీసుకెళ్లాలని మేం భావిస్తున్నాం. రైతు భరోసా... రైతులను ఆదుకునేందుకే. రైతు భరోసా అమలు విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. రైతులను ఆదుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది.

భూమినే నమ్ముకుని, భూమిని అమ్మగా భావించిన రైతులను ఆదుకోవాలనేదే మా ఆలోచన. రైతు బంధు ఉద్దేశం పెట్టుబడి సాయం పథకం. పెట్టుబడి సాయం ఎవరికి ఉండాలి? గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతుబంధు రూపంలో ఖర్చు చేసింది. సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, నేషనల్ హైవేస్ కు కూడా రైతు బంధు ఇచ్చారు. రూ.72,817 కోట్లలో దాదాపు రూ.22వేల కోట్లు అనర్హులకు ఆయాచిత లబ్ధి చేకూర్చారు. ఇప్పుడు కూడా రాళ్లకు, గుట్టలకు, రహదారులకు మనం రైతు భరోసా ఇద్దామా?

గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారి కూడా రైతు బంధు ఇచ్చారు. ఆమన్ గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా ఇచ్చారు. క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూడా రైతు బంధు ఇచ్చారు. వాళ్ల అనుయాయులు కొందరు నకిలీ పట్టాల ద్వారా కూడా రైతు బంధు పొందారు. హైదరాబాద్ చుట్టుపక్కల 50కి.మీ పరిధిలో 70 నుంచి 80 శాతం వ్యవసాయం చేయడం లేదు. కానీ గతంలో హైదరాబాద్ చుట్టుపక్కల 3 కోట్ల ఎకరాలకు డబ్బులు ఇచ్చుకుంటూ వెళ్లారు. రైతు బంధు రూపంలో వేలాది కోట్లు కొల్లగొట్టారు. 80వేల పుస్తకాలు చదివిన మేథస్సుతో రైతు భరోసాపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సూచనలు ఇస్తారని మేం భావించాం. చివరి పేద వాడికి కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు అందజేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్ని అందరికీ ఇవ్వాలంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకోమంటున్నారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకుంటే వాళ్లలాగే మేం ఇక్కడ ఉండం. మాకు రైతులు ఆదర్శం.. రైతు సంక్షేమమే మాకు ముఖ్యం.

సభలోకి వస్తే సమాజం ముందు తల దించుకోవాల్సి వస్తుందనే ఆలోచనతో, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదేమో. రాళ్లు రప్పలు, గుట్టలు,రియల్ లే అవుట్లకు, నేషనల్ హైవేలకులకు రైతు భరోసా ఇద్దామా? ప్రతిపక్షంగా ఒక స్పష్టమైన సూచన ఇవ్వండి. మీ సూచనలు సహేతుకమైతే మేం వినడానికి సిద్ధంగా ఉన్నాం. 2019లో నేను పార్లమెంట్ లో రైతు ఆత్మహత్యలపై నేను అడిగిన ప్రశ్నకు సభలో సమాధానం ఇచ్చారు. 2014,2015,2016 కు సంబంధించి రైతు ఆత్మహత్యలపై సభలో సమాధానం ఇచ్చారు. ఏపీలో 2014లో 160, 2015లో 516, 2016లో 239 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.

మహారాష్ట్రలో దేశంలోనే అత్యధికంగా 2014లో 2568, 2015లో 3030, 2016లో 2550 రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్ల ఏలుబడిలో తెలంగాణ రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. తెలంగాణలో 2014లో 898, 2015లో 1358, 2016లో 632 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మనకంటే అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదు.

ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రంలో ఇన్ని ఆత్మహత్యలు జరగడం సిగ్గుచేటు. వాళ్ళు తల దించుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి గొప్పలు చెప్పుకుంటున్నారు. రైతులకు వాస్తవాలు తెలుసు కాబట్టే వాళ్లకు కర్రు కాల్చి వాత పెట్టారు. ఏడాదిలో మేం ఏం చేశామని ఇన్నిసార్లు అడుగుతున్నారు. పదేళ్లలో మీ హయాంలో ఏం జరిగిందో వెనక్కి తిరిగి చూసుకోండి.

ఐదేళ్లలో లక్ష రూపాయల రుణమాఫీకి వాళ్లు ఖర్చు చేసింది రూ.16,143 కోట్లు. అది కేవలం మిత్తికే సరి పోయింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక వీళ్లు చేసిన రుణమాఫీ రూ.11, 909 కోట్ల 31 లక్షలు మాత్రమే. ఇందులో 8,515 కోట్లు మిత్తికె సరిపోయింది. మీరు చేసిన రుణమాఫీ కేవలం రూ.3384 కోట్లు మాత్రమే. ఇదీ మీ చరిత్ర. పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ రూ.27వేల కోట్లు. 27 రోజుల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 25,35,963 రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి మా ప్రభుత్వం రైతుల రుణం తీర్చుకుంది.

ఇది మా గొప్పతనంగా మేం అనుకోవడంలేదు.ఇది మా బాధ్యతగా భావిస్తున్నాం. రైతు రుణమాఫీకి 11.12.2018 నుంచి 09.12.2023 ఐదేళ్ల మధ్య రైతుల లోన్స్ మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. వాళ్లు ఎగ్గొట్టినవి, బకాయిలు పెట్టినవి మేం పరిగణలోకి తీసుకోలేదు.

ఆనాడు..రైతులకు ఇవ్వడానికి 8వేల కోట్లు కూడా లేవని చెప్పి ఇప్పుడు రైతుల కోసమే బతుకుతున్నట్టు వాళు మాట్లాడుతున్నారు. ఇలా బాధ్యత లేకుండా మాట్లాడటం సమంజసమేనా? మాటతప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఆనాడు కేసీఆర్ సభలో లేకపోయినా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ. అక్కడ అరుస్తున్నాయన సోనియా దగ్గరికి వెళ్లి బొక్కబోర్ల కాళ్లపై పడిన సంగతి మరిచిపోయారు. కృతజ్ఞత లేని మనుషులు వాళ్లు.

## తెలంగాణ శాసన సభ నిరవధిక వాయిదా

హైదరాబాద్: తెలంగాణ శాసన సభ నిరవధికంగా వాయిదా పడింది.. ఈ నెల 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా పడ్డాయి. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు వరుసగా ఆరు రోజుల పాటు జరిగాయి. మొత్తంగా ఏడు రోజుల్లో 37 గంటల 44 నిమిషాల పాటు సభ నడిచింది. ఇక అసెంబ్లీ సమావేశాల్లో చివరి రోజైన శనివారం నాడు మాత్రం రైతు భరోసా, రైతు రుణ మాఫీ, 24 గంటల కరెంటుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. ఇక, చివరలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.



# శాస్త్ర, సాంకేతిక రంగాలతోనే అభివృద్ధి సాధ్యం

- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ

అమరావతి, మహానాడు: సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, శాస్త్ర, సాంకేతిక రంగాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. విజయవాడలోని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో శనివారం విభాగాధిపతులు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వ విభాగాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు ఏపీటీఎస్ ద్వారా అందిస్తున్న సాఫ్ట్‌వేర్, హార్డ్ వేర్ ప్రోక్యూర్మెంట్స్ ఇంకా విస్తృత పరిచి పీటీఎస్ కి మరింత ఆదాయం పెంచాలని మన్నవ మోహన కృష్ణ అన్నారు.

పరిపాలనలో సాంకేతికతను జోడించి ప్రజలకు ఏవిధంగా సత్వర సేవలు అందించగలమో అధ్యయనం చేయాలన్నారు. టెక్నాలజీతో ఎన్ని లాభాలున్నాయో, అన్ని నష్టాలు కూడా ఉన్నాయని, టెక్నాలజీకి సైబర్ ఎటాక్స్ పెద్ద సవాలుగా మారుతున్నాయన్నారు. ఈ సైబర్ ఎటాక్స్‌ను కట్టడి చేసేందుకే సైబర్ సెక్యూరిటీ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దానిపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. మనుషుల ఆలోచనలకు అనుగుణంగా పనులు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఏఐ టెక్నాలజీతోనే సాధ్యమౌతుందన్నారు. ప్రతిఒక్కరూ నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ కి టెక్నాలజీ పై మక్కువ ఎక్కువ అని, వారి సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.





ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిపాలనకు సాంకేతికతను జోడించిందని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. అంతిమంగా ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి పౌర సేవలు అందించాలని మోహనకృష్ణ సూచించారు.

# నిర్ణీత వ్యవధిలోనే లేఔట్స్‌కి అప్రూవల్

- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు, మహానాడు: ముడా పరిధిలో వేసే లేఔట్లకు 24 గంటల్లోనే అనుమతులు వచ్చేలా అధికారులు పనిచేయాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆదేశిం చారు. అవినీతి రహిత పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.. నుడా ఆఫీసులోని తన ఛాంబర్‌లో ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు. ప్రభుత్వ ప్రైవేటు భాగ స్వామ్యంతో నుడా పరిధిలో లేఔట్స్ డెవలప్ చేసి రెవెన్యూ పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు లేఔట్ యజమానులకు 24 గంటల్లోపే అను మతులు ఇవ్వాలని.. నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్స్ వేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరిం చారు. ఈ విషయంలో పంచాయతీ సెక్రటరీ అధికా రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

అలాగే ఔటర్ రింగ్ రోడ్డు స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్న సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. మంత్రి నారాయణ సహకారంతో ఔటర్ రింగ్ రోడ్డు అంశంలో సీరియస్‌గా దృష్టి సారించి, పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ నెల్లూరును సహకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, డిసెంబర్ 2024

# తేజ్ కుటుంబానికి రూ.25 లక్షల సాయం

- సినిమాలతో యువత చెడిపోతోంది
- మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్,మహానాడు: కిమ్స్ ఆస్పత్రికి మంత్రి కోమటిరెడ్డి వెంకటన రెడ్డి విచ్చేసి,తేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. తేజ్ తండ్రికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల చెక్ అందించారు. బాధిత కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇక పై తెలంగాణలో నో బెన్ ఫిట్ షోష్.. అవేమైన దేశ భక్తికి, తెలంగాణ చరిత్రకి సంబంధించిన సినిమానా? మేసేజ్ ఓరియెంటెడ్ సినిమాల విషయం వేరు.. పుష్ప 2 నేను కూడా చూశాను అని మంత్రి వ్యాఖ్యానించారు. మూడు గంటల సినిమా సమయంలో చాల పనులు చేసుకోవచ్చు. మేం కూడా క్షమాపణ



చెప్తున్నాం. సినిమాలతో యువత చెడి పోతోంది. సినిమా హీరోలు నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. పోలీసు పర్మిషన్లు ఇవ్వకపోతే సినిమా వాళ్ళు బయటకి వెళ్లొద్దు. షోలు చేయడానికి బయటకి వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగవద్దు. ఇంకోసారి ఇలాంటి చర్యలు రిపీట్ కావొద్దు. సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం. అందరూ హీరోలు, ప్రొడ్యూసర్స్ సహకరించాలి.





# రాష్ట్రంలో మళ్లీ భూప్రకంపనలు

- తీవ్ర ఆందోళన చెందిన ప్రజలు

ముండ్లమూరు, మహానాడు: ప్రకాశం జిల్లా ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో స్వల్ప భూప్రకంపనలు కలకలం సృష్టించాయి. శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, వేంపాడు, ముండ్లమూరు, మారెళ్ల, తూర్పు కంభంపాడు, శంకరాపురం సహా పలుచోట్ల కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ముండ్లమూరు స్కూలు నుంచి విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు.

# రోజూ సైబర్ క్రైమ్ కాలర్ ట్యూన్స్

న్యూఢిల్లీ: సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. వీటిపై ఫోన్ యూజర్లకు రోజుకు 8–10 సార్లు అవేర్నెస్ కాలర్ ట్యూన్లు ప్లే చేయాలని టెలికం ఆపరేటర్లను ఆదేశించింది. తాము అందించే



వివిధ కాలర్ ట్యూన్స్ను 3 నెలల పాటు ప్లే చేయాలని సూచించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. దీంతో ఇకపై మీరు ఫోన్ కాల్స్ చేసినప్పుడల్లా సైబర్ క్రైమ్ కాలర్ ట్యూన్స్ వినపడనున్నాయి.

# కృష్ణా పశ్చిమ డెల్టా సిస్టమ్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా పంతాని

- అభినందనలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు

బాపట్ల, మహానాడు:

వేమూరు నియోజకవర్గం అమర్తలూరు మండలం కూచిపూడిలో ఇరిగేషన్ శాఖ కార్యాలయం వద్ద జరిగిన కృష్ణా పశ్చిమ డెల్టా సిస్టమ్ ప్రాజెక్ట్ కమిటీ



చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. చైర్మన్‌గా పంతాని మురళీధర్, వైస్ చైర్మన్ గా ఎన్ సునీల్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనంద్ బాబు, ప్రత్తిపాడు శాసన సభ్యుడు బి. రామాంజనేయులు, అధికారులు డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ లు, తదితర పార్టీ శ్రేణులు పాల్గొని, విజేతలకు అభినందనలు తెలిపారు.



ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఆర్డీవో మధులత, తహాశీల్దార్ వేణుగోపాల్ వినుకొండ రోడ్‌లో ఉన్న జగనన్న కాలనీలోని భూములను శనివారం పరిశీలించారు. కాలనీలో మొత్తం భూములను రీ సర్వే చేయాలని తాహాశీల్దార్‌కు ఆర్డీవో ఆదేశాలు ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాగులు, చెరువు, కుంటలు భూములను ప్రభుత్వం వదిలేది లేదని ఆర్డీవో స్పష్టం చేశారు



రజకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన ఘనత టీడీపీదేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బీసీ - రజక నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారై మాట్లాడారు.

కుప్పం మూడోరోజు పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మంజూరైన నిధులతో కేంద్ర పథకాలు పక్కాగా అమలు చేయండి

- అధికారులను కోరిన దినకర్

గుంటూరు, మహానాడు: ప్రధాని మోడీ ఆకాంక్ష వికసిత భారత్–2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిలాష స్వర్ణాంధ్ర – 2047 సాధనలో వికసిత గుంటూరు అత్యంత ప్రధానం. గుంటూరు కార్పొరేషన్ కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీకు కేంద్ర ప్రభుత్వం 2016 లోనే 540 కోట్లు సహాయం చేస్తే 2019 – 24 మధ్య పాలన నిర్లిప్తత వల్ల ఇప్పటికి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేలాగ ఉందని 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ విమర్శించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులపైన గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 50% పూర్తి చేసినట్టు చూపిస్తున్నారు, అది అను మానమే 2019 – 24 మధ్య పనులలో తీవ్ర అవినీతి, జాప్యం జరిగిందని అర్థం అవుతుంది.

జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా యాక్టివ్ జాబ్ కార్డులున్న 90 వేలకు 1.50 లక్షల మందికి ఉపాధి దొరుకుతుంది. ఉపాధి హామీ వేతనాలు, మెటీరియల్ కోసం చేసిన వ్యయంతో వాస్తవ ఆస్తుల కల్పన ఆడిట్ అవసరం, పనులలో నాణ్యత ప్రమాణాల లోపలపైన చర్యలు అవసరం. లాక్ పతి దీదీలతో మహిళా సాధికారిత సాధ్యం, ఇప్పటివరకు జిల్లాలో 53,214 మంది సామర్థ్యం కలిగిన లాక్ పతి దీదీలను గుర్తించారు. జిల్లాలో ఒక లక్ష మంది మహిళలను లాక్ పతి దీదీలుగా మలిచే అవకాశం ఉంది. గ్రామంలో గృహాలకు మంచినీటి కోసం కేంద్రం జల్ జీవన్ మిషన్ ద్వారా నిధులు ఇస్తున్న, గుంటూరు జిల్లాలో ఇప్పటికి 1.58 లక్షల గృహాలకు కుళాయి ఉంది అని లెక్కలు చెబుతున్నారు. అందులో నాణ్యత ప్రమాణాలు అనుమానమే... పల్స్ సర్వే ద్వారా నిజాలు బయటకు వచ్చాయని దినకర్ అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. గుంటూరు పట్టణం మంచినీటి అవసరానికి కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమృత్ 1.0లో 40 కోట్లు నిధులు




సకాలంలో ఖర్చు చేయలేదు. ఇప్పుడు అమృత్ 2 .0లో 184 కోట్లతో నిధులు వస్తున్నాయి. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గృహాలు 2.43 వేలు, ఇందులో 1/3 వంతు ఇండ్లకు నీటి కుళాయిలు లేవు. గుంటూరు పట్టణానికి కృష్ణ నది నుండి నీటి వనరులున్న ఇప్పటికి ప్రతి రోజు 33 మెగా లీటర్ల నీరు కొరత ఉండడం వల్ల త్రాగు నీరు సప్లై ఇబ్బందికరంగా ఉంది.

జిల్లాలో జనాభా 20.91 లక్షలు. మొత్తం రేషన్ కార్డులు 5,99,553 ( జాతీయ ఆహార భద్రతా చట్టం క్రింద : 1,74,431 అండ్ రాష్ట్ర ప్రభుత్వం కార్డులు : 4,25,122 ). రాష్ట్రంలో సగటున కుటుంబానికి జనాభా 3.9 మంది, మరి గుంటూరు జిల్లాలో మొత్తం రేషన్ కార్డులు 5,99,553 లో ఉన్న ప్రజలు ఎంతమంది? ఇదిలావుంటే, మొత్తం 972లో 330 రేషన్ షాపుల డీలర్ల ఎంపిక పూర్తీ కాలేదు.

గుంటూరు జిల్లా పరిధిలో పట్టణ ప్రాంతాల్లో 65,800 పేదల కోసం గృహాలు ప్రారంభిస్తే, పూర్తి అయినవి 20,368, వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న గృహాలు 45,000 గృహాలున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇంతకుముందు ప్రతి ఇంటి నిర్మాణానికి 1.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో అదనంగా మరో 30 వేలు సహాయం చేసింది. ఇండ్ల నిర్మాణం మాత్రమే కాదు ప్రజలు నివాసయోగ్యమైన మౌలిక సదుపాయాలు సురక్షిత మంచినీరు, విద్యుత్ సరఫరా కి అవసరమైన పనులు, డ్రైన్లు, వీధి లైట్లు, రాకపోకలకు దారులు, ఇతర అవసరాలకు అవసరమైన స్థలం తదితర అంశాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మరికొన్ని పథకాలపై అమలుపై దినకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మి, జిల్లా ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో 'ఇరిగేషన్' షట్'డౌన్'!

- ఐదేళ్లలో కనీసం కాలువల్లోని కలుపు తియ్యలేదు, గేట్లకు గ్రీజు లేదు
- ఆ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోంది
- త్వరితగతిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం
- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి
- ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

మంగళగిరి, మహానాడు:

సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు జగన్ రెడ్డి, వైసీపీకి చెంప పెట్టు అని.. 100 % స్ట్రైక్ రేటుతో నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను రైతులు గెలిపించారంటే.. రైతాంగం అంతా కూటమి వైపే ఉందని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని రైతులను కాపాడాలని చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. కాని గత జగన్ రెడ్డి పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసానికి గురైంది. విధ్వంసానికి గురైన ఇరిగేషన్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోంది. గత పాలనలో కాలువల్లో కనీసం గుర్రపుడెక్క తూడును కూడా తియ్యలేదు. తట్ట మట్టిని కూడా తొలగించలేదు, సాగునీటి ప్రాజెక్టుల రిపేర్ల ను పూర్తిగా విస్మరించారు. కనీసం గ్రీజు కూడ పెట్టలేదు. ఇటువంటి దుస్తితి నుండి అధిగమించి సాగునీటి వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించింది. నీటి సంఘాల ఎన్నికలకు ఏకపక్షంగా రైతులు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం ఘన విజయంగా భావించాలి. గత ఐదేళ్ల రైతు వ్యతిరేక పాలనతో అన్న దాతలు విసుగెత్తి పోయారన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే..

సాగు నీటి సంఘాల ఎన్నికలతో అన్నదాతలకు ఆ రైతుబిడ్డలే సేవ చేసే అవకాశం దక్కింది. 48 వేల మంది నీటి సంఘాల సభ్యులుగా 6,059 మంది నీటి సంఘాల అధ్యక్షులు, 6,059 ఉపాధ్యక్షులుగా, 267 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు, 267 డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ లు అలాగే 58 మంది ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు మరో 58 మంది ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ లు దాదాపు 60 వేల మంది ఈ సాగు నీటి సంఘాల ద్వారా రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో 93% స్ట్రైక్ రేట్ తో కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే నేడు ఏపీలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి అభ్యర్థులు గెలవడానికి మద్దతు తెలిపిన రైతులకు ధన్యవాదాలు తెలియచేస్తున్న. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కోటి మంది రైతుల భాగస్వామ్యంతో కూటమి అభ్యర్థులు గెలిచారు. రాబోయే రోజుల్లో నిర్వీర్యమైన సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టడానికి సాగునీటి సంఘాలు చాలా దోహదపడతాయి.

సాగునీటి సంఘాల వ్యవస్థను అందులో రైతుల భాగస్వామ్యాన్ని తీసుకు వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న. సాగునీటి సంఘాల్లో రైతుల ఇచ్చిన స్ఫూర్తి రాబోయే రోజుల్లో మరింత పటిష్ఠంగా పనిచేసేలా దోహద పడుతోంది. 2027 డిసెంబర్ నాటిని పోలవరంను పూర్తి చేసే లక్ష్యంతో ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తున్నాం. పోలవరం ఎడమ కాలువ నుండి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తరలించేందుకు రూ. 900



కోట్లతో టెండర్లు పిలిచి 2025 జూన్ కల్లా నీటిని అందించేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమకు హంద్రీనీవా ద్వారా సాగునీరు తాగునీరు అందించేందుకు రూ. 2500 కోట్లతో డిసెంబర్ లో పనులు ప్రారంభించి 2025 జూన్ నాటికి కనీసం 3550 క్యూసెక్కుల నీరును ఆకరి ఎకరా వరకు అందించేందకు కృషి చేస్తున్నాం.

వెలుగొండ ప్రాజెక్ట్ పనులను 2026 జూన్ నాటికి పూర్తి చేసి జలాలను వెనుకబడిన ప్రకాశం జిల్లాకు అందించేందకు కృషి చేస్తున్నాం. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో ఉన్న సవాళ్లను అధిగమించి ప్రాజెక్ట్ పనులను వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహిత రాష్ట్రంగా చూడడమే చంద్రబాబు కల. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టి ఆకరి ఆయకట్టు వరకు నీరు తీసుకెళ్లాలన్న చంద్రబాబు ఆలోచన, ఆశయం సాగునీటి సంఘాలతో సాధ్యపడుతుందని భావిస్తున్న.

# ఇంద్రకీలాద్రి వద్ద గట్టి బందోబస్తు!

- 25వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ
- అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు
- 1900 సిసి కెమెరాల ద్వారా అడుగడుగున నిఘా
- పోలీస్ కమీషనర్ రాజ శేఖర బాబు

విజయవాడ, మహానాడు: ఇంద్రకీలాద్రి వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి ఏర్పాట్లు చేశామని నగర సీపీ ఎస్‌వి రాజశేఖర బాబు తెలిపారు. భవాని దీక్షల విరమణ సందర్భంగా శనివారం దుర్గా ఘాట్ సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ లో పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో మునిసిపల్ కమీషనర్ ధ్యాన్ చంద్, డి.సి.పి.లు గౌతమి షాలి, కృష్ణమూర్తి నాయుడు, రామ కృష్ణ కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో నేటి నుండి భవాని దీక్ష విరమణ కార్యక్రమం ప్రారంభ మయ్యాయి. 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు భవాని దీక్ష విరమణలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశాం. రాష్ట్రం నలుమూలల నుంచి ఏడాది ఏడు లక్షలు పై చిలుకు భవానిలు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. భవానీలు మాల విరమణ కోసం రెండు హోమగుండాలు, పలు విరమణ స్టాండ్‌లను, ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. భవానీ దీక్ష విరమణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేల మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారు. సుమారుగా 1900 సిసి కెమెరాల ద్వారా అడుగడుగున సీసీ



కెమెరాలు ఏర్పాటుచేసి మానిటర్ చేస్తున్నామని చెప్పారు.

అస్త్రం యాప్ ద్వారా ట్రాఫిక్‌ని ఎప్పటికప్పుడు నియంత్రించ డానికి వీలవుతుంది, భవానీల సౌలభ్యం కోసం దేవాదాయ శాఖ వారు ప్రత్యేకంగా దీక్ష విరమణ అనే ప్రత్యేక యాప్‌ని అందు బాటులోకి తీసుకువచ్చింది, భవానీ భక్తులు అందరూ విరివిగా ఈ యాప్‌ను ఉపయోగించుకుని వారి ప్రయాణం సులభతరం చేసుకోవాలని కోరుతున్నాము, ఈ కమాండ్ కంట్రోల్ ద్వారా భవానీలను మోనిటరింగ్ చేసేందుకు అన్ని డిపార్ట్మెంట్ లతో సమన్వయం చేసుకొని ముందుకు సాగుతున్నాం, కమాండ్ కంట్రోల్ ద్వారా మానిటరింగ్ చేస్తూ సాంకేతికంగా ముందుకు పోతున్నామన్నారు.

టెక్నాలజీ వినియోగాన్ని అవకాసం ఉన్న ప్రతి చోటా



వినియోగిస్తున్నాం.. ఈ మధ్య క్లౌడ్ పెట్రోల్స్ అనే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అలాగే, విరివిగా ఈ డ్రోన్ల వినియోగం చేస్తున్నాం, వివిధ ప్రదేశాలకు డ్రోన్ కెమెరాలను పంపి లైవ్ మానిటరింగ్ ద్వారా క్రమబద్ధీకరిస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్ చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా సి.ఎం.ఎస్. అనే ఒక యాప్‌ను రూపొందించి చిన్న పిల్లలకు టాగ్‌లను కట్టడం ద్వారా ఎక్కడైనా పిల్లలు మిస్ అయితే వారి చేతికి ఉన్న టాగ్‌ను స్కాన్ చేస్తే వెంటనే తల్లి దండ్రులు వివరాలు ఫోన్ నెంబర్లు మొదలైనవి వస్తాయి వాటి ద్వారా పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించే విధంగా చర్యలు తీసుకున్నట్టు సీపీ పేర్కొన్నారు. భక్తులు విరమణ అనంతరం వదిలివేసే రెడ్ క్లాత్‌లను ఎప్పటికప్పుడు తీసే విధంగా చర్యలు తీసుకున్నామని, పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, డిసెంబర్ 2024 ||

## శ్రీసిటీని సందర్శించిన టొయామా
# రాష్ట్ర ఉన్నత శ్రేణి ప్రతినిధి బృందం

- **వ్యాపార సామర్థ్యం, పెట్టుబడి అవకాశాలపై ఆసక్తి**

**శ్రీసిటీ, మహానాడు:**

జపాన్‌లోని టొయామా రాష్ట్రానికి చెందిన 16 మంది సభ్యుల ఉన్నత శ్రేణి ప్రతినిధి బృందం శనివారం శ్రీసిటీని సందర్శించింది. టొయామా అసోసియేషన్ ఆఫ్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్స్ ఛైర్మన్, హొకురికు బ్యాంక్ సీనియర్ సలహాదారు హిడెనోరి ముగినో నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటు వలన కలిగే వివిధ ప్రయోజనాలను వివరించారు. 30 కు పైగా జపాన్ కంపెనీల ఏర్పాటుతో శ్రీసిటీ దేశంలో రెండో అతిపెద్ద జపనీస్ పరిశ్రమల కేంద్రంగా అవతరించిందన్నారు.

శ్రీసిటీలోని జపనీస్ ఎంక్లేవ్ గురించి బృంద సభ్యులు ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. శ్రీసిటీ పరిసరాలను సందర్శించి మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. పారిశ్రామికవాడ సందర్శన అనంతరం, శ్రీసిటీ వ్యాపార అనుకూల వాతావరణాన్ని హిడెనోరి ముగినో అభినందించారు.

శ్రీసిటీ స్థాయి, వ్యాపార సామర్థ్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమీప భవిష్యత్తులో ఈ ప్రాంతంలో జపనీస్ వ్యాపార వృద్ధి మరింత పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పర్యటన పట్ల హర్షం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, టొయామా, ఆంధ్రప్రదేశ్ మధ్య వ్యాపార భాగస్వామ్య బంధాన్ని హైలైట్ చేశారు. సుస్థిర పునరుత్పాదక ఇంధన కార్యక్రమాల అమలు, తీరప్రాంతాలు, వ్యవసాయ, పారిశ్రామిక సామర్థ్యాల విషయంలో ఇరు ప్రాంతాలు సారూప్యతను కలిగివున్నాయని వ్యాఖ్యానించారు. ఈ తరహా సందర్శనలు ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను బలపరుస్తాయని పేర్కొన్నారు.









శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం అంచనా, పెట్టుబడి అవకాశాలపై ఆసక్తిని కనబరుస్తూ ప్రధానంగా ప్రతినిధి బృందం పర్యటన సాగింది. బృందం లో 11 మంది సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు, నలుగురు టొయామా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) ప్రతినిధి పాల్గొన్నారు.

---

## ఒంటి చేత్తో 10 పనులు చక్కబెట్టే
# శక్తి మహిళలకే సాధ్యం

- **మహిళలు డబ్బు కోసం దేహీ అనకూడదు**
- **స్త్రీలకు అవకాశాలు ఇవ్వాలేకానీ అద్భుతాలు సృష్టిస్తారు**
- **మూడో రోజు ‘కుప్పం’ పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి**

**కుప్పం, మహానాడు:**

మహిళలు ఎప్పుడూ తమను తాము తక్కువ చేసుకోకూడదు. అవకాశాలు ఇవ్వాలేకానీ ఆడవారు అద్భుతాలు సృష్టి స్తారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మూడోరోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శాంతిపురం, మొరసనపల్లిలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ మగవాళ్లదేముంది... ఉద్యోగం చేయడం, ఇంటికొచ్చి భార్య వండింది తిని కూర్చోవడం కదా... అదే వాళ్లు అలా కాదు... ఒంటి చేత్తో



ఏకకాలంలో 10 పనులు చక్కబెట్టగలరు. మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే ఇంటి బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదు.

### మహిళలను డ్వాక్రాకు ముందు తర్వాతగా చూడాలి

మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు కోరుకుంటూ ఉంటారు. మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదని, వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు స్థాపించారు. డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. ఒకప్పుడు వందా, రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు





తీసుకొచ్చిన డ్వాక్రాతోనే సాధ్యమైంది. చంద్రబాబుని అక్రమ కేసుతో అన్యాయంగా జైల్లో పెట్టినప్పుడు నా వెంట మహిళా లోకం నడిచింది. రాష్ట్రమంతటా మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సంఘీభావం తెలిపారు. నాకు హెరిటేజ్ బాధ్యతలు అప్పగించి పారిశ్రామికవేత్తను చేసింది చంద్రబాబే.. నేను ఇవాళ వేలమందికి ఉపాధి కల్పిస్తున్నానంటే అందుకు చంద్రబాబు ప్రోత్సాహమే కారణం.

### కుప్పంలో అభివృద్ధి పరుగులు

కుప్పం నియోజకవర్గంలో మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు అనేక కంపెనీలు వస్తున్నాయి. శాంతిపురంలో పెద్ద కంపెనీ రాబోతోంది. దాని వల్ల మహిళలకు ఉపాధి లభిస్తుంది. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నాం. మీకు ఎటువంటి సాయం కావాలన్న అడగండి. మహిళలకు చేయి అందించి పైకి తెచ్చేందుకు మేం ఎప్పుడూ సిద్ధంగా ఉంటాము.

ఇవాళ నారా బ్రాహ్మణి పుట్టినరోజు సందర్భంగా గ్రామస్థుల సమక్షంలో భువనేశ్వరి కేక్ కట్ చేశారు. చెక్కతో తయారుచేసిన సీఎం చంద్రబాబు, దేవాన్ష్, భువనేశ్వరి ఫోటో ఫ్రేమ్ ను గ్రామస్థులు బహూకరించారు. బెంగుళూరు టీడీపీ ఫౌండర్ కనకమేడల వీరాంజనేయులు రూ. లక్ష చెల్లించి నారా భువనేశ్వరి చేతుల మీదుగా పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

---

# సాగు నీటి సంఘాల వ్యవస్థలకు పునర్జీవం

- **మంత్రి కొలుసు పార్థసారథి**

**బాపట్ల, మహానాడు:** ప్రతి చివరి భూమికి సాగు నీరు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. జలవనరులు, వ్యవసాయ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సీఎం అహర్నిశల పనిచేస్తున్నారన్నారు. జిల్లా పరిధిలోని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు అమర్తలూరు మండలం కూచిపూడి



గ్రామంలోని జల వనరుల శాఖ డిఈ కార్యాలయంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, మాట్లాడారు. నీటి సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించార న్నారు. వ్యవసాయ రంగంలో అడ్డంకులన్నీ తొలగించి, రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవడానికి సాగునీటి సంఘాల వ్యవస్థ చాలా అవసరమని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలతో నిర్వీర్యం అయిపోతున్న నీటి సంఘాలు పునర్జీవం పోసుకుంటున్నాయని వివరించారు. సంఘాలు బలంగా ఉంటే రైతులకు ఎంతో మేలు జరుగు తుందన్నారు. దీంతో కృష్ణ పశ్చిమ డెల్టా కింద ఉన్న నీటి సంఘాలన్నీ బలంగా మారుతాయన్నారు. తద్వారా రైతులు లబ్ధి పొందుతారని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పటికే జాప్యంపై ప్రభుత్వానికి రూ.వేలకోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇకనుంచి జాప్యం లేకుండా నిర్మించ డానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో రైతులు సుమారుగా రూ.పదివేల కోట్లు నష్ట పోయారన్నారు. చింతలపూడి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుం దన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా ప్రజాప్రతినిధు లంతా ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.

---

# ఏపీలో సాహసోపేత క్రీడలు


- **శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు**
- **ఆర్మీ అడ్వెంచర్ వింగ్ డైరెక్టర్ కల్నల్ చౌహాన్‌తో భేటీ**
- **అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు వినతి**

**విజయవాడ, మహానాడు:**

క్రీడారంగానికి పెద్దపీట వేస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో సాహసోపేత క్రీడా కార్యకలాపాలను నిర్వహించాలని, సాహస క్రీడా నైపుణ్యాల శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆర్మీ అడ్వెంచర్ వింగ్ డైరెక్టర్ కల్నల్ పీఎస్ చౌహాన్‌ను, ఆయన బృందాన్ని శాప్ ఛైర్మన్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్ యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలపై కల్నల్ బృందంతో ఆయన సమీక్షించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని విన్నవించారు. దీనిపై కల్నల్ చౌహాన్ కూడా సానుకూలంగా స్పందించారని రవినాయుడు తెలిపారు.

### తైక్వాండోను విస్తృతం చేస్తాం..

ఢిల్లీలో కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సంయుక్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా తైక్వాండో లీడర్స్ సెమినార్‌లో శాప్



ఛైర్మన్ రవినాయుడు శనివారం పాల్గొన్నారు. ప్రోగ్రామ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు సెమినార్‌లో ఆయన క్రీడలను ఉద్దేశిస్తూ ఏపీలో అమలు చేస్తున్న నూతన స్పోర్ట్స్ పాలసీల గురించి వివరించారు. అనంతరం ఏపీలోనూ తైక్వాండోను విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు రవినాయుడుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ ఛైర్మన్ ప్రదీప్‌నాయుడు, తదితరులున్నారు.

---










# బార్ లైసెన్స్ కాపీ కోసం రూ. 24 లక్షలు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే గొపిరెడ్డి అనుచరులు!

- **గతంలో నిర్మించుకున్న హౌసింగ్ బిల్లుల కోసం పలువురు విజ్ఞప్తి**
- **తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ పలువురు విన్నపం**
- **అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ**

**మంగళగిరి, మహానాడు:** పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన నాదెండ్ల రంగారావు శనివారం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చారు. తాను బార్ అండ్ రెస్టారెంట్ వ్యాపారం చేస్తూ ఉండేవాడనని అందులో భాగంగా గత ప్రభుత్వం బార్ ల ఏర్పాటుకు టెండర్ లు పిలవగా తాను టెండర్ వేయడానికి ప్రయత్నిస్తే.. అప్పటి ఎమ్మెల్యే గొపిరెడ్డి ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వెంకటరావు పిలిచి తనను బెదిరించారని.. టెండర్ వేస్తే కేసుల్లో ఇరికిస్తామని భయపెట్టారని... అయినా తాను టెండర్ వేసి బార్ లైసెన్స్ దక్కించుకుని లైసెన్స్ ఫీజు కట్టాక ఎక్సైజ్ డిపార్ట్ మెంట్ నుండి లైసెన్స్ కాపీ ఇవ్వకుండా వెళ్లి గోపిరెడ్డితో మాట్లాడాలని చెప్పారని.. తనను బెదిరించి రూ. 24 లక్షలు తీసుకున్నారని డబ్బులు తీసుకున్న పిల్లి ఓబులరెడ్డి, బీరం బాస్కర్ రెడ్డిలపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు ఇప్పించాలని నేతలు మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ అశోక్ బాబు, అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలకు అర్జీ ఇచ్చి విన్నవించారు.

- ఎన్టీఆర్ జిల్లా, పెనుగ్రంచి పోలు మండలం సుబ్బాయి గూడెం గ్రామానికి చెందిన దొడ్డక సజ్జన కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం జరిపిన రిసర్వేలో తన పొలాన్ని వైసీపీ నేత అక్రమంగా ఎక్కించుకున్నారని.. అధికారులు విచారించి తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.
- పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. తాము గతంలో నిర్మించుకున్న హౌసింగ్ బిల్లులు రాలేదని.. నాడు గ్రామంలో ఉన్న వైసీపీ సర్పంచ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి తమకు బిల్లులు రాకుండా అడ్డుకున్నాడని దయ చేసి తాము నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం గ్రామానికి చెందిన దడాల లక్ష్మీ కాంతం విజ్ఞప్తి చేస్తూ తమకు గతంలో రావాల్సిన హౌసింగ్ బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని విన్నవించారు.
- కర్నూలు జిల్లా, ఆత్మకూరుకు చెందిన మునీర్ అహ్మద్ విజ్ఞప్తి చేస్తూ.. మైనార్టీ కాలనీలో ఉన్న తన స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేశారని దయ చేసి వైసీపీ నాయకుల కబ్జా నుండి తన స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- శ్రీ సత్య సాయి జిల్లా, ముదిగుబ్బ మండలం గుంకేపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూములను చుక్కల భూములుగా చూపడంతో వాటిని అక్కరకు అమ్ముకోవడానికి లేకుండా రిజిస్ట్రేషన్ కాకుండా ఇబ్బందులు పడుతున్నామని దయ చేసి తమ భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం పట్టణానికి చెందిన వలవల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తాము పట్టణంలో కొనుగోలు చేసిన భూమికి దొంగ పత్రాలు సృష్టించి కొల్లు పెద్దిరాజు అతని అనుచరులు కబ్జాచేసి కంచె వేశారని.. దయ చేసి అధికారులు విచారించి తమ భూమిని కబ్జా నుండి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.



- అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామానికి చెందిన బొరగ రామకృష్ణ దొర విజ్ఞప్తి చేస్తూ.. తాను దివ్యాంగుడిని కావడంతో తన తండ్రి మరణాతంరం తమ భూమిని వైసీపీ మాజీ ఎంపీటీసీ కారుకోడి పోసమ్మ వారి కుమారులు, కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని.. తన పొలానికి వేసిన కంచెను ధ్వంసం చేసి తనను చంపుతామని బెదిరిస్తున్నారని దయ చేసి వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- ఉమ్మడి కర్నూలు జిల్లా, నందికొట్కూరు నుండి వచ్చిన పలువురు అర్చకులు విజ్ఞప్తి చేస్తూ.. భూములు కోల్పోయిన కేటరగిరి -1 అర్చకులకు వేతనం పెంచాలని.. అలాగే పక్కా స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని.. హెల్త్ కార్డులు మంజూరు చేసి అర్చకుల కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.
- తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం దామినేడు గ్రామ రైతులు విజ్ఞప్తి చేస్తూ.. కొంతమంది రాజకీయ నాయకులు హక్కు లేని వ్యక్తులతో ఎస్సీ, ఎస్టీల చేత దొంగ పత్రాలు సృష్టించి తమ భూములను కొట్టేస్తున్నారని.. ప్రతిపక్షంలో ఉండగా తమ గ్రామంలోని భూ సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వందేళ్ళ నుండి తమ ఆధీనంలో ఉన్న భూములపై తమకు హక్కులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.
- ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ ద్వారా న్యూస్ ఛానెల్స్‌ను నడుపుతున్న యాజమాన్యం, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్‌లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికి అక్రిడేషన్ కార్డులు అందించాలని అలాగే పేపర్ న్యూస్ ఛానెల్స్ పనిచేసే జర్నలిస్టులకు ఇస్తున్న బెనిఫిట్స్ ను కూడా తమకు కల్పించాలని యూట్యూబ్ జర్నలిస్టులు పలువురు మంత్రి కొలుసు పార్థసారథి విన్నవించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
07
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, డిసెంబర్ 2024 ||

# ముగిసిన భారత రాష్ట్రపతి శీతాకాల విడిది

● ద్రౌపది ముర్ముకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్, మహానాడు: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది, పర్యటన విజయవంతంగా ముగిసింది. భారత రాష్ట్రపతి ఈ నెల 17న హైదరాబాదుకు చేరుకున్నారు. ఈ అయిదు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ పనులు, సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ పర్యటన ముగించుకుని శనివారం హకింపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భారత గనుల మంత్రిత్వ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ అండ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి శాంతికుమారి, మేడ్చెల్ -మల్కాజగిరి కలెక్టరు గౌతం, ఇతర అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.



## నిరాశ్రయులకు నీడనిచ్చిన సొసైటీ : పెమ్మసాని

గుంటూరు, మహానాడు:

దివిసీమ ఉప్పెన సమయంలో నిరాశ్రయులకు నీడ కల్పించిన ఈ సొసైటీ నిర్మాణాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలోని రెడ్డిపాలెం లో గల సుమారు నాలుగు ఎకరాలలో నిర్మితమైన క్రైస్తవ మిషనరీ స్థలంలో రెండు రోజుల క్రితం జరిగిన అక్రమ కుల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పందించిన పెమ్మసాని స్థానిక క్రైస్తవ నాయకులతో కలిసి ఘటనా స్థలాన్ని శనివారం పరిశీలించారు. ఘటనపై వివరాలను అడిగి తెలుసుకుని, తగు నిర్ణయం తీసుకుంటామని సొసైటీ నిర్వాహకులకు ఆయన చెప్పారు.



బెల్లంకొండ, అచ్చంపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం పంపిణీ చేశారు. ఆరుగురికి ఎమ్మెల్యే సిఫారసు లేఖ ద్వారా మంజూరైన 5,69,736 రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.



రాష్ట్ర 20 సూత్రాల అమలు చైర్మన్, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ గుంటూరు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో 20 సూత్రాల అమలుపై అధికారులతో శనివారం సమీక్షించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాయకులు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు.



గుంటూరు జిల్లా చోడవరంలోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో శనివారం నిర్వహించిన అల్యూమిని మీట్ 2024లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులుగా ఎమ్మెల్యే తో పాటు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నాగార్జున సాగర్ లాల్ బహదూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ మేజర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా కోట వీరబాబు గారు వైస్ చైర్మన్గా ఆళ్ల గోపాలకృష్ణ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ గారు.. ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ డి సి చైర్మన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు రాజస్థాన్లోని జైసల్మేర్లో నిర్వహించబడిన 55వ వస్తు మరియు సేవల పన్ను (GST) మండలి సమావేశానికి హాజరయ్యారు.



# విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి, విద్యార్థుల జీవితాలతో జగన్ ఆటలు!

● మాజీ మంత్రి పీతల సుజాత

మంగళగిరి, మహానాడు:

వైసీపీ పాలనలో విద్యారంగాన్ని వెనుకపడేలా చేశారని, జగన్ రెడ్డి పాలనలో గవర్నమెంట్ స్కూల్స్ అంటేనే చిన్నచూపు ఉండేదని, కూటమి ప్రభుత్వంలో విద్యారంగం బలోపేతానికి చేస్తున్న కృషి చూసి తల్లిదండ్రులే రెడ్ కార్పెట్ పరిచి మరీ గవర్నమెంట్ స్కూల్స్ కి పంపిస్తున్న పరిస్థితులు నేడు చూస్తున్నామని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సుజాత మాట్లాడారు.

ఎన్నో దశాబ్దాలుగా విద్యా రంగంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోందని తెలిపారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 94% ఫలితాలు సాధిం



చామని, అదే వైసీపీ ప్రభుత్వంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలు 70-75% ఎందుకు పడిపోయాయో వైసీపీ నేతలు చెప్పాలన్నారు. విద్యారంగం గురించి నేడు జగన్మోహన్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో గువ్వలకుంట ప్రాచీన బావి పునరుద్ధరణ

● పురాతన శిల్పకళను కాపాడుకోవాలనే మంత్రి పిలుపుతో కదలివచ్చిన గ్రామస్థులు

● చేయిచేయి కలిపి చెత్తచెదారంతో నిండిన పురాతన బావికి పూర్వవైభవం

అమరావతి, మహానాడు: మన సాంస్కృతిక వారసత్వాన్ని, చారిత్రక సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపుతో ఆ గ్రామ స్థులంతా కదిలారు. చేయిచేయి కలిపి చెత్త చెదారంతో నిండిన ప్రాచీన బావిని పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకు వచ్చారు.

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం గువ్వలకుంట గ్రామంలో పురాతన కాలం నాటి దిగుడుబావి ఉంది. అద్భుతమైన శిల్ప కళతో ఒకప్పుడు దేదీప్యమానంగా వెలుగొందిన బావి




నేడు చెత్తచెదారంతో నిండి ఉంది. దారుణమైన దుస్థితిలో ఉన్న పురాతన బావిని చూసిన వారికి ఎవరికైనా బాధ కలుగుతుంది. బావి దుస్థితిపై వీడియోను ఓ వ్యక్తి ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు తెలియజేయడంతో ఆయన సత్వరమే స్పందించారు. ప్రాచీన కట్టడాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, బావిని పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకువస్తామని, భవిష్యత్ లోనూ సంరక్షిస్తామని హామీ ఇచ్చారు.

మంత్రి స్పందనతో సమిష్టిగా తరలివచ్చిన గ్రామస్థులు చేయిచేయి కలిపి బావిలో పేరుకు పోయిన చెత్తచెదారాన్ని తొలగించారు.

పురాతన బావికి పూర్వవైభవం తీసుకు వచ్చారు. ప్రాచీన శిల్పకళ సంరక్షణ పట్ల మంత్రి లోకేష్ చొరవను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

# దంత వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మహానాడు: పెదకాకాని మండలం తక్కెళ్ళపాడులోని స్థానిక సిబార్ డెంటల్ కాలేజ్ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. విశిష్ట అతిథిగా గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఒక విజయవంతమైన మార్గం చూపిస్తున్న మీరందరూ డెంటల్ కాలేజీలో విద్యని అభ్యసిస్తున్న మీరు అందరూ ఎంతో అదృష్టవంతులు. దంత వైద్య వృత్తి అనేది ఒక చిరునవ్వుకు సంబంధించినది మాత్రమే కాదు.. నమ్మకాన్ని ఏర్పరచగల ఒక అనుభూతి. ఎంతోమంది వ్యక్తుల మోములలో చిరునవ్వు కురిపించగల ఏకైక వృత్తి. ఇలాంటి వృత్తి నిజంగా దేవుడు ఇచ్చిన వరం అని చెప్పాలి.

జీవితంలో ఎంతైతే ఆనందం ఉంటుందో అదే స్థాయిలో సవాళ్ళు కూడా ఎదురవుతుంటాయి. ఆ సవాళ్ళను అనునిత్యం ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలి. డెంటల్ వైద్యులుగా మీరు ఎప్పుడూ మీ అభిలాషను అనుసరించండి. అమెరికాలో నేను అప్పట్లో రాసిన ఒక పరీక్షకు 792 మార్క్స్ వచ్చాయి. అయితే నాకంటే ఎక్కువగా 800 మార్కులు సాధించిన



వ్యక్తులను, స్మార్ట్ గా ఆలోచించే వాళ్ళను కూడా నేను కలుపుకొని వెళ్తుంటాను. నెట్వర్కింగ్ అనేది నేడు ఎన్నో కొత్త పుంతలు తొక్కుతోంది. వారితో కూర్చుని వారి జీవితం గురించి తెలుసుకోవడం వల్ల కొత్తదారులు తెలుస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, సిబార్ డెంటల్ క్లినిక్ డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్ ఎల్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.105.33 కోట్లతో మన్యంలో రోడ్లు!

ఇబ్బందులు చూసి ఇక్కడ రహదారులు నిర్మిస్తున్నాం. ఓట్ల కోసం మాత్రం కాదు.

### కేంద్ర, రాష్ట్ర పథకాల సమ్మిళితంతో గిరిజనాభివృద్ధి

గతంలో గిరిజన గ్రామాల్లో పర్యటించి సమస్యలు అర్థం చేసుకున్నాను. ఈ ప్రాంతంలో రోడ్లతోపాటు ఆరోగ్య సౌకర్యాలు, మంచినీరు ఏర్పాటు చేయాల్సి ఉంది. బడ్జెట్ పరమైన ఇబ్బందులు ఉన్నా మొదటి విడతగా ఏజెన్సీలో రూ.105. 33 కోట్ల మేర ఖర్చు చేసి రహదారుల నిర్మాణం చేపట్టాం. అందులో నరేగా నిధుల నుంచి రూ. 72.20 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 33.13 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా గుమ్మంతి, బల్లగరువు మధ్య రూ.5.5 కోట్ల నిధులతో నిర్మించ తలపెట్టిన రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడానికి ఇక్కడికి వచ్చాం. ఇక్కడ జనాభా పల్చగా ఉంటారు. 420 పంచాయతీల్లో 2612 కుగ్రామాలు ఉన్నాయి. గతంలో ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు ఇక్కడ ఓట్లు పడవు అన్న ఉద్దేశంతో సౌకర్యాల కల్పనపై దృష్టి సారించలేదు.

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా అడిగిన వెంటనే 24 గిరిజన గ్రామ పంచాయతీలను అనుసంధానించేందుకు ముఖ్యమంత్రి రూ. 49 కోట్ల నిధులు మంజూరు చేశారు. వీటితో పాటు ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వన్ ధన్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు కొన్ని ఉన్నాయి. ఈ పథకాలను కొన్ని తెగలకు ప్రత్యేకంగా అమలు చేయవచ్చు. మనసున్న చోట మార్గం ఉంటుంది. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అవకాశం ఉన్న అన్ని పథకాలను కలిపి ముందుకు తీసుకువెళ్తున్నాం. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ రహదారి ద్వారా వందల మంది గిరిజన జనాభాకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం ఓట్ల కోసం కాదు ప్రజల బాగు కోసం పని చేస్తుంది. మేం ఓట్ల కోసం కాదు ప్రజల కోసం పని చేయడానికే ఉన్నాం.

### పర్యాటక అభివృద్ధి ద్వారా గిరిజన గ్రామాల్లో ఉపాధి కల్పన

ఇక్కడ అటవీ ప్రాంతంలో ఒక్కో గూడెంలో 20 ఇళ్లు మాత్రమే ఉన్నాయి. వారి అనుమతితో రెండు హోమ్ స్టేలు నిర్మిస్తే పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. గ్రామానికి లబ్ధి ఉంటుంది. ఈ ప్రాంతం నుంచి నీటి సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలు మా దృష్టికి వచ్చాయి. అన్నింటికీ సమగ్రమైన పరిష్కార మార్గాలు వెతుకుతాం. గత ప్రభుత్వం వచ్చే పదేళ్లలో ప్రజలు తాగే మద్యం మీద కూడా అప్పులు చేసింది. ఎయిడెడ్ స్కూళ్లు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. రుషికొండ ప్యాలెస్ కోసం రూ. 500 కోట్లు ఖర్చు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రం అరకొర పనులతో సరిపెట్టారు. నేను విమర్శలు చేయడం లేదు. మేం పడుతున్న కష్టం ప్రజలకు తెలియాలి.

### ఓటు ఎవరికి వేసినా ప్రజలంతా బాగుండాలి

ప్రజలు ఏ ప్రభుత్వం వచ్చినా పనులు చేస్తుంది అనుకుంటారు. ఎవరికి ఓటు వేయాలన్నది వారే నిర్ణయించుకుంటారు. మొదటి నుంచి నా సిద్ధాంతం ఒకటే.. ప్రజలు ఓట్లు వేసినా వేయకున్నా వారి సమస్యలు తీర్చడం మా బాధ్యత అనుకుంటాను. ఈ ప్రాంతంలో ప్రజలు గత ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేశారు. ఐదేళ్లలో ఏమీ చేయకున్నా మళ్లీ ఆ పార్టీకే ఓటు వేశారు. వారు ఎవరికి ఓటు వేసినా ప్రజలు బాగుండాలన్న ఉద్దేశంతో మేం ఇక్కడ పనులు చేపట్టాం. ఈ గ్రామాల్లో నీటి నిల్వ కోసం కొత్త మార్గాలు వెతకాలి, సరికొత్త సాంకేతికత సహకారంతో నీటిని ఒడిసి పట్టాల్సిన అవసరం ఉంది. ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో లేదు.

గ్రామాలను అనుసంధానించే రోడ్లు లేవు. జానియర్ కాలేజీ లేదు. ఈ సమస్యలన్ని ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారు. అన్నింటికీ పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం. కొన్ని గిరిజన ప్రాంతాల్లో గ్రామ దేవతలకు గంజాయి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తుంది. అందువల్ల ఈ ప్రాంతంలో గంజాయి సాధారణంగా దొరుకుతుంది. దాన్ని వాణిజ్యంగా మార్చి మాఫియాలుగా ఏర్పడటంతో శాంతి భద్రతల సమస్యలు వచ్చాయి. గంజాయి నిర్మూలన కోసం ఇక్కడ యువతలో అవగాహన కల్పించాలి. దీంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపడం





ద్వారా గంజాయికి చెక్ పెట్టవచ్చు. ఆ దిశగా ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.

కాగా, అనంతరం అక్కడ వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు, పంచాయతీరాజ్, వన్ ధన్ వికాస్ స్టాల్స్ ను పరిశీలించారు. వన్ ధన్ వికాస్ స్టాల్స్ లోని అటవీ ఉత్పత్తులను పవన్ సుగోలు చేశారు. అరకు ప్రాంత గిరిజన సంప్రదాయ నృత్యం థింసా. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో థింసా నృత్య కళాకారులతో సంభాషించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ కృష్ణతేజ, కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, పాడేరు ఐటీడిఏ పీవో వి.అభిషేక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




విజయవాడలోని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాకా వెంకట సత్యనారాయణ, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, పార్టీ సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ ఎన్నికల నిర్వహణ పై మార్గదర్శనం చేశారు.



అమరావతి రోడ్లోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో శనివారం రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు 'ఆదర్శ్ 2024 స్పోర్ట్స్ ఫర్ హార్మని' ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి గెలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.



కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు నెలల కూటమి ప్రభుత్వ పాలనపై పెనమలూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రోగ్రెసివ్ రిపోర్ట్ ను పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలలో ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన, కేసులు పెట్టిన కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోనే రోడ్ల మరమ్మతులకు, నిర్మాణానికి శ్రీకారం చుటిందన్నారు.



రాష్ట్రంలో ప్రతిరైతు కుటుంబం సంతోషంగా ఉండాలని, ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమని ప్రభుత్వ చీఫ్విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నరసరావుపేట భువనచంద్ర టౌన్హాల్లో నాగార్జున్సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు తదితరులు పాల్గొని, అభినందించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 22, డిసెంబర్ 2024 ||



## డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ నిర్వహించిన తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్



డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు నోయెల్ తెలుగోడి బీట్ సాంగ్ లాంచ్ ఈవెంట్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా చేశారు. ఈ వేడుకలో నోయెల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ తరఫున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. మీ ప్రేమ, ప్రోత్సాహం లేనిదే ఈ కార్యక్రమం సాధ్యం కాలేదు. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ నోయల్ మాట్లాడుతూ.. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఇంత బాగా రావడానికి కారణం అయినా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పాటకు పని చేసిన డిఓపి భార్గవ్ అత్యద్భుతమైన విజువల్స్ అందించాలని, పాటలో స్టన్నింగ్ విజువల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కొరియోగ్రాఫర్ సుభాష్ మాస్టర్ డాన్స్ చాలా బాగా కంపోజ్ చేశారని తెలిపారు. ఇక ఈవెంట్‌కు రాహుల్ సిప్లిగంజ్ రావడం ఎంతో ప్రత్యేకమన్నారు. తన పాటలు మాత్రమే కాకుండా వేరే వాళ్ళ పాటల్లో యాక్ట్ చేశాను అంటే అది రాహుల్ సిప్లిగంజ్ పాటే అని గుర్తు చేసుకున్నారు.



వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

## 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ
## ఆడియన్స్ థ్రిల్ అవుతారు: అనన్య నాగళ్ల

**'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్?**

ఇప్పటివరకూ ఇలాంటి కథ నేను వినలేదు. మోహన్ కథ చెప్పినపుడు చాలా కొత్తగా అనిపించింది. ఒక సంఘటన జరిగినపుడు అందులో ఒకొక్కరి కోణం నుంచి ఒకొక్క పెర్ఫెక్టివ్ ఉంటుంది. ఇలా కథని తీసుకెళ్లడం నాకు చాలా ఇంట్రస్టింగ్ గా అనిపించింది. కథ వినగానే ఓకే చెప్పాను. ఇది చాలా డిఫరెంట్ కథ. వందశాతం ఆడియన్స్ కి ఈ సినిమా మంచి క్రిస్మస్ గిఫ్ట్ అవుతుంది.

**టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?**

ఇందులో డిటెక్టివ్ అమ్మ పేరు షర్మిలమ్మ, నాన్న పేరు లోకనాథ్, తన పేరు ఓం ప్రకాష్. ఈ మూడు పేర్లలో ఫస్ట్ లెటర్ సౌండింగ్ తో షెర్లాక్ హెూమ్స్ అని పెట్టడం జరిగింది. తెలుగులో డిటెక్టివ్ సినిమా అనగానే చిరంజీవి చంటబ్బాయ్ గుర్తుకు వస్తుంది. అందుకే అందరికి కనెక్ట్ అయ్యేవిధంగా ఆ ట్యాగ్ ని పెట్టడం జరిగింది.

**మీ పాత్ర గురించి ?**

ఇందులో నా పాత్ర పేరు భ్రమరాంబ. కథలో నా రోల్ చాలా బావుంటుంది. ఇప్పటివరకూ చేయని రోల్. అలాగే ఇది ఎక్స్ ట్రార్డినరీ స్టోరీ. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్న సంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఓ కేసు జరిగింది. ఆ కేసు తీగలాగితే డొంక కదిలినట్లుగా చాలా మలుపులతో కథనం ఎంగేజింగ్ గా ఉంటుంది. ఇందులో రవితేజతో నటించడం మంచి ఎక్స్ పీరియన్స్, కొత్త వారిలో ఒక జీల్ వుంటుంది. తను వున్న సీన్ బెటర్ చేయడానికి చాలా ప్రయత్నించారు. అది నాకు చాలా నచ్చింది. ఇందులో ఒక క్యూట్ లవ్ స్టోరీ వుంటుంది. థ్రిల్ సస్పెన్స్ అన్నీ వుంటాయి.

**మ్యూజిక్ గురించి ?**

ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి, శ్రీకాకుళం పాటకు బాగా కనెక్ట్ అయ్యారు. లవ్ స్టోరీ సాంగ్ కూడా చాలా బాగా వచ్చింది.

**పవన్ కళ్యాణ్ తో వర్క్ చేశారు కదా.. ఆయన ఎలాంటి కాంప్లిమెంట్స్ ఇచ్చారు ?**

కోర్టు సీన్ చేస్తున్నప్పుడు చాలా బాగా చేస్తున్నారు మీలో ఎమోషనల్ కోషేంట్ చాలా వుంది, రియల్ పెయిన్ కనిపిస్తుందని చెప్పారు. అది నాకు చాలా ఆనందంగా అనిపించింది.

**ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమాలు చేసే ఆలోచన ఉందా ?**

తెలుగుతో పాటు హిందీలో ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా ఆల్రెడీ చేస్తున్నాను.



## 'ఓదెల 2' నుంచి తమన్నా టెర్రిఫిక్ లుక్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2', ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యూరియాసిటీని పెంచాయి. తమన్నా భాటియాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఓదెల2 నిర్మాతలు తమన్నాను తన పెరోషియస్ నాగ సాధు అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ సరికొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్ లో ఆమె పుర్రెలపై ధైర్యంగా నడుస్తున్నట్లు కనిపించారు, రాబందులు పైన ఎగురడం టెర్రిఫిక్ గా వుంది. ఈ అద్భుతమైన పోస్టర్ చిత్రంలో ఆమె పాత్ర ఇంటెన్స్ అండ్ పవర్ ఫుల్ నేచర్ ని సూచిస్తున్నాయి.

ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్ ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా తన పాత్ర కోసం ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఇవ్వబోతోంది.



## వెంకీతో బాలయ్య... స్పెషలేంటంటే?

నందమూరి బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ షో ప్రస్తుతం నాలుగో సీజన్ నడుస్తుంది. ఈ సీజన్ మొదటి నుంచి బాలయ్య ఉత్సాహ భరితంగా కనబడుతున్నారు. సీజన్ 4లో స్టార్ సెలబ్రిటీలు క్యూ కడుతున్నారు. లేటెస్ట్ గా బాలకృష్ణ అన్ స్టాపబుల్ ఎపిసోడ్ కోసం విక్టరీ వెంకటేష్ రాబోతున్నారు. డిసెంబర్ 22 అంటే ఆదివారం ఈ ఎపిసోడ్ షూట్ ఉండబోతుంది. దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశారు. వెంకీతో బాలయ్య వెరీ స్పెషల్ ఎపిసోడ్ లోడింగ్ అవుతుంది. ఈ ఇద్దరు కలిసి ఏదో ఒకటి రెండు మాటలు తప్ప పెద్దగా మాట్లాడింది లేదు. ఐతే ఈసారి వీరిద్దరు కలిసి అన్ స్టాపబుల్ ఎపిసోడ్ లో సర్ ప్రైజ్ చేయనున్నారు. ఈ టాక్ షోతో బాలయ్య తన ఫ్యాన్స్ కే కాదు కామన్ ఆడియన్స్ కు కూడా దగ్గరయ్యాడు. ఇక ఈ టాక్ షోలో వెంకటేష్ కూడా వస్తే ఇద్దరు ఎలాంటి సంభాషణ జరుపుతారు అన్నది ఫ్యాన్స్ అంతా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. వెంకీతో బాలయ్య ఈ ఎపిసోడ్ చాలా స్పెషల్ గా ఉండబోతుంది. బాలయ్య మాస్ తో పూనకాలు తెప్పిస్తే.. వెంకటేష్ తన ఎమోషన్ తో హృదయాలను పిండేస్తాడు. అసలు ఒకరి గురించి ఒకరు ఎలా మాట్లాడుకుంటారు. వీరి మధ్య ఎలాంటి రిలేషన్ ఉంది అన్నది ఈ ఎపిసోడ్ తో తెలుస్తుంది. టాలీవుడ్ నాలుగు స్తంభాల్లో బాలయ్య, వెంకటేష్ లు కూడా ఉన్నారు. ఈ ఇద్దరు కలిసి అన్ స్టాపబుల్ ఎపిసోడ్‌లో చేసే హంగామా ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్ అందిస్తుందని చెప్పొచ్చు. బాలకృష్ణ డాకు మహారాజ్, వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం ఈ రెండు సినిమాలు కూడా సంక్రాంతికి వస్తున్నాయి.

## బరోజ్ 3డీ ప్రేక్షకులకు చాలా యూనిక్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: మోహన్ లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ టైటిల్ రోల్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహిస్తున్న ఎపిక్ ఫాంటసీ అడ్వంచర్ 'బరోజ్ 3డీ'. ఈ ఎపిక్ డ్రామా ఫాంటసీ సినిమాని ఆశీర్వాద్ సినిమాస్ పతాకంపై ఆంటోని పెరుంబవూర్ గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి సినిమాపై అంచనాలు పెంచాయి. వరుస విజయాలతో దూసుకుపోతున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదల కానుంది.

**బరోజ్ జర్నీ ఎలా మొదలైయింది ?**

బరోజ్ త్రీడీ ఫాంటసీ ఫిల్మ్. ఇప్పటివరకూ మలయాళం నుంచి మూడు త్రీడీ సినిమాలే వచ్చాయి. అయితే బరోజ్ లో



ఇప్పుడున్న టెక్నాలజీని వాడుకొని చాలా యూనిక్‌గా సినిమాని రూపొందించాం. సినిమా అద్భుతంగా వచ్చింది. విజువల్ వండర్ తో పాటు స్టోరీ టెల్లింగ్ ని రీడిస్కవర్ చేసేలా ఉంటుంది. పిల్లలు, పెద్దలు అందరికీ నచ్చేలా వుంటుంది.

**ఈ కథకు స్ఫూర్తి ఉందా ?**

గార్డియన్ ఆఫ్ డి గామాస్ ట్రెజర్ నవలను ఆధారంగా చేసుకొని ఒక ఇమాజనరీ అడ్వంచర్ కథని రూపొందించాం. వాస్కో డి గామాలో దాగి ఉన్న రహస్య నిధిని కాపాడుతూ వచ్చే బరోజ్, ఆ సంపదను దాని నిజమైన వారసుడికి అందించడానికి చేసే ప్రయత్నాలు చాలా అద్భుతంగా వుంటాయి. స్టోరీ టెల్లింగ్ చాలా కొత్త వుంటుంది. ప్రేక్షకులు ఓపెన్ మైండ్ తో వచ్చి ఈ ఇమాజినరీ వరల్డ్ ని ఎక్స్ పీరియన్స్ చేయాలని కోరుకుంటున్నాను.

**త్రీడీ సినిమా నిర్మించడంలో ఎదురుకున్న సవాళ్ళు ?**

త్రీడీ సినిమా చేయడం అంత ఈజీ కాదు. ప్రత్యేకమైన కెమెరాలు అవసరం పడతాయి. అన్ని కెమరాల విజన్ పర్ఫెక్ట్ గా సింక్ అవ్వాలి. ప్రేక్షకుడికి గొప్ప త్రీడీ అనుభూతి ఇవ్వడానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

**తొలిసారి దర్శకత్వం వహించడం ఎలా అనిపించింది?**

ఈ సినిమాకి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పని చేశారు. హాలీవుడ్ పాపులర్ కంపోజర్ మార్క్ కిల్లియన్ బీజీఎం ఇచ్చారు. ఆడియన్స్ కి చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. 12 ఏళ్ల లిడియన్ నాదస్వరం ఈ సినిమాకి సాంగ్స్ కంపోజ్ చేయడం మరో విశేషం. టాప్ లెన్స్ మ్యాన్ సంతోష్ శివన్ కెమరా వర్క్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తుంది. విజువల్స్ ప్రేక్షకుడికి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అలాగే గ్రాఫిక్స్ వర్క్ కూడా అద్భుతంగా వుంటుంది. దీని కోసం యానిమేటెడ్ క్యారెక్టర్స్ కూడా క్రియేట్ చేశాం. చాలా మంది హాలీవుడ్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేశారు.



## శ్రీవల్లి ది గర్ల్ ఫ్రెండ్

తన కెరీర్ లో మెమొరబుల్ ఇయర్ 2024కు సెండాఫ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది నేషనల్ క్రష్ రశ్మిక మందన్న. ఈ ఏడాది ఆమె "పుష్ప 2" వంటి బ్లాక్ బస్టర్ హిట్ దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ వసూళ్లలో బాలీవుడ్ లోనూ కొత్త రికార్డ్ లు క్రియేట్ చేసింది "పుష్ప 2". ఈ చిత్రంలో శ్రీవల్లిగా రశ్మిక పర్ ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. రశ్మికకు ఎంతోమంది కొత్త అభిమానులను సంపాదించిపెట్టింది. "పుష్ప 2" తో పాటు రశ్మిక మందన్న నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రీసెంట్ గా రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ సినిమా రశ్మిక కెరీర్ లో మరో మైల్ స్టోన్ కాబోతోంది. బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ సరసన రశ్మిక నటిస్తున్న సికిందర్ సినిమా కూడా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. ఈ సినిమాలో నటించడం కూడా రశ్మికకు 2024 మిగిల్చిన ఒక మంచి మెమొరీ. ఈ బ్లాక్ బస్టర్ ఇయర్ కు సెండాఫ్ ఇస్తూ మరో సెన్సేషనల్ స్టార్ట్ కోసం 2025 కు వెల్ కమ్ చెప్పేందుకు రశ్మిక క్యూరియస్‌గా వెయిట్ చేస్తోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144